f /manamnews
www.manamnews.com

# మనం

జనం కోసం అక్షర యజ్ఞం..

తిరుపతి
మంగళవారం
08-08-2023
వెల. రూ.5
• సంపుటి : 7 • సంచిక : 214
పేజీలు : 8

AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA | HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM

శ్రావణ మాసం, మంగళవారం, తిథి : అష్టమి ఉ.04.14 వరకు, నక్షత్రం: భరణి, తె :01.16 వరకు, వర్జ్యం: మ.02.00-03.40 వరకు, దుర్ముహూర్తం: ఉ.08.33-09.24 వరకు, రాహుకాలం: మ.03.32-05.07 వరకు



## మీ పాటనై వెళ్లొస్తానమ్మో..

ప్రజాగాయకుడు గద్దర్ అంత్యక్రియలు పూర్తి

బౌద్ధమత సంప్రదాయం మేరకు నిర్వహణ

మహాబోధి స్కూల్‌లో అంతిమ సంస్కారం

**హైదరాబాద్, ఆగస్టు 7 (మనం న్యూస్):** పొడుస్తున్న పొద్దు అస్తమించింది.. ఆ పొద్దు ఇక సెలవంటూ భూమాత ఒడిలో వాలిపోయింది. కడసారి చూపు కోసం బండెనక బండి కట్టి తరలొచ్చిన జనం.. వాలిపోతున్న పొద్దుకు విప్లవ జోహార్లతో కన్నీటి వీడ్కోలు పలికారు. ప్రజా గాయకుడు గద్దర్ అంతిమ సంస్కారాలు బౌద్ధ సంప్రదాయం ప్రకారం నిర్వహించారు. గద్దర్ అమర్ రహే అంటూ అభిమానులు నినదించారు. అల్వాల్‌లోని మహాబోధి విద్యాలయంలో ప్రభుత్వ అధికార లాంఛనాలతో గద్దర్ అంతిమ సంస్కారాలు ముగిశాయి. గద్దర్ అంత్యక్రియలను ఆయన పెద్ద కుమారుడు సూర్యుడు నిర్వహించారు. మహాబోధి విద్యాలయాన్ని గద్దరే స్థాపించారు. ఇక గద్దర్ అంత్యక్రియల సందర్భంగా ఆయన భార్య విమల, కుమారుడు సూర్యుడు, కూతురు వెన్నెల బోరున ..మిగతా 2లో

## అవినీతి రహిత పాలనకే ఢిల్లీ బిల్లు



రాజ్యసభలో అమిత్‌షా వెల్లడి

ఢిల్లీ ఆర్డినెన్స్ బిల్లుకు రాజ్యసభ ఆమోదం..

రాష్ట్రపతికి పంపిన కేంద్రం

విభేదించిన విపక్ష నేతలు 2

# మీ జగన్‌లో కల్మషం లేదు

- వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాం
- సాయం అందలేదని ఒక్క ఫిర్యాదు కూడా రాకూడదు
- అధికారులు నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవు
- రాష్ట్ర ప్రజలకు మంచి జరగాలన్నదే నా లక్ష్యం
- పోలవరం పునరావాస ప్యాకేజీకి త్వరలోనే కేంద్రం ఆమోదం
- పోలవరం నిర్మాణంలో చంద్రబాబు బుద్ధి లేకుండా వ్యవహరించారు
- వరద ప్రభావిత ప్రాంతంలో సీఎం వైయస్ జగన్ పర్యటన
- గ్రామస్తులతో ముఖ్యమంత్రి ముఖాముఖి



కావాల్సిన వనరులు సమకూరుస్తున్నాం. అవసరమైన డబ్బులు వారి చేతుల్లో పెడుతున్నాం. కలెక్టర్ దగ్గర నుంచి, జాయింట్ కలెక్టర్ల దగ్గర నుంచి, ఎస్పీల దగ్గర నుంచి, సచివాలయం దగ్గర నుంచి వాలంటీర్ల దాకా ప్రతి ఒక్కరినీ కూడా సహాయ కార్యక్రమాల్లో మమేకం చేస్తున్నాం.
-సీఎం జగన్


**అల్లూరి సీతారామరాజు జిల్లా, ఆగస్టు 7 (మనం న్యూస్):** మీ బిడ్డ ముఖ్యమంత్రి స్థానంలో కూర్చున్నది మీ కోసమేనని సీఎం వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఉద్ఘాటించారు. నా సంకల్పం, తపన, తాపత్రయం అంతా ప్రజలకు న్యాయం చేయడమేని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి అల్లూరి సీతారామరాజు జిల్లాలోని వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటిస్తున్నారు. కూనవరం, వీఆర్‌పురం మండలాల బాధిత గ్రామాల ప్రజలతో సీఎం వైయస్ జగన్ ముఖాముఖి నిర్వహించి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ.. కుక్కునూరు, వేలేరుపాడు మండలాలు వరదలకు ప్రభావితం అయ్యే మండలాలు. వరద వచ్చినప్పుడు బహుశా గతంలో ఏ ప్రభుత్వమూ స్పందించనంత మానవతా దృక్పథంతో మన ప్రభుత్వం స్పందిస్తోంది. సహాయం చేసే విషయంలో ఎక్కడా కూడా వెనకడుగు వేయకుండా చేస్తున్నాం. వరద వచ్చిన వెంటనే కలెక్టర్లను ఎంపవర్ చేస్తున్నాం. కావాల్సిన వనరులు సమకూరుస్తున్నాం. అవసరమైన డబ్బులు వారి చేతుల్లో పెడుతున్నాం. కలెక్టర్ దగ్గర నుంచి, జాయింట్ కలెక్టర్ల దగ్గర నుంచి, ఎస్పీల దగ్గర నుంచి, సచివాలయం దగ్గర నుంచి వాలంటీర్ల దాకా ప్రతి ఒక్కరినీ కూడా సహాయ కార్యక్రమాల్లో మమేకం చేస్తున్నాం. ఏ ఒక్కరూ కూడా మిగిలిపోకూడదు అన్న లక్ష్యంతో అడుగులు వేశాం. దానికి తగ్గట్టుగానే కలెక్టర్‌కు డబ్బులు ఇవ్వడం, ఎంపవర్ చేయడం, ఎంపవర్ చేసిన తర్వాత కలెక్టర్‌కు తగినంత సమయం ..మిగతా 2లో



## చేనేతకు ఇది స్వర్ణయుగం

జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా సీఎం జగన్

**గుంటూరు, ఆగస్టు 7 (మనం న్యూస్):** సోమవారం జాతీయ చేనేత దినోత్సవం. ఈ సందర్భంగా.. చేనేత మన సాంస్కృతిక వారసత్వంలో అంతర్భాగమంటూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ట్వీట్ చేశారు. 'చేనేత మన సాంస్కృతిక వారసత్వంలో అంతర్భాగం. నా పాదయాత్రలో వాగ్దానం చేసినట్లుగా.. వైయస్‌ఆర్ నేతన్న నేస్తం పథకాన్ని ప్రారంభించాం. నేత కార్మికులకు సంవత్సరానికి రూ.24,000 చొప్పున ఆర్థిక సహాయం అందిస్తున్నాం. చేనేత కార్మికులను ఉద్ధరించాలనే మా నిబద్ధత.. రాష్ట్రంలో చేనేతకు స్వర్ణయుగాన్ని తెచ్చింది. నేతన్నలకు గత వైభవాన్ని పునరుజ్జీవింపజేస్తున్నాము. వారికి సుసంపన్నమైన భవిష్యత్తును అందిస్తున్నాం అంటూ ట్వీట్ చేశారు.



## అంతరిక్షంలో ట్రాఫిక్ జామ్

పేరుకుపోయిన ఉపగ్రహ వ్యర్థాలు

ఇస్రో అధ్యయనంలో వెల్లడి 2



## వందే భారత్‌పై ఆగని దాడులు

యూపిలో మరో రైలుపై దుండగుల రాళ్లు 2



## మణిపూర్ ఘటనలపై సుప్రీం కీలక నిర్ణయం

ముగ్గురు మహిళా న్యాయమూర్తులతో కమిటీ 2

### మంచిమాట

మనసును ఎప్పుడూ సంతోషంగా ఉంచుకోండి ఎందుకంటే గెలుపు సంతోషాన్ని ఇస్తుందో ఇవ్వదో తెలియదు కానీ మనసు సంతోషంగా ఉంటే చాలు గెలిచినట్లే.

శుభోదయం

# వైఎస్ నిర్వాకంతో పోలవరం పదేళ్లు ఆలస్యం



పట్టిసీమ లాంటి ప్రాజెక్టు లేనేలేదు

దీనిని నిర్వీర్యం చేసిన జగన్ ప్రభుత్వం

చింతపూడి వద్ద చంద్రబాబు సెల్ఫీ సవాల్

పాలకుల నిర్వాకంతో పోలవరం

2004 నుంచి 2 సార్లు బలైంది

పేదరిక నిర్మూలనే నా జీవిత ఆశయం

టీడీపీ అధినేత చంద్రబాబు

**పట్టిసీమ, ఆగస్టు 7 (మనం న్యూస్):** వైఎస్ రాజశేఖర్‌రెడ్డి నిర్వాకం వల్లే పోలవరం పదేళ్లు ఆలస్యమైందని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు మండిపడ్డారు. రాష్ట్రానికి వరమైన పోలవరం ప్రాజెక్టు.. 2004 నుంచి పాలకుల నిర్వాకం వల్ల రెండు సార్లు బలైందని ధ్వజమెత్తారు. పట్టిసీమ వద్ద ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా ప్రాజెక్టుల స్థితిగతులపై ఆయన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. 2004లో పోలవరానికి టెండర్లు మధుకాన్, శీనయ్య సంస్థలకు దక్కితే కక్ష సాధింపు చర్యలతో పనులు రద్దు చేశారని ఆరోపించారు. హెడ్‌వర్క్స్‌ను నిర్లక్ష్యం చేసి కమీషన్ల కోసం కాలువ పనులపై దృష్టి పెట్టారని దుయ్యబట్టారు. 2004 నుంచి 2014 వరకు కేవలం 5శాతం ..మిగతా 2లో

# పుంగనూరు ఘటనపై పోలీసుల స్పీడ్

ఇప్పటికే 62 మందిపై కేసులు.. అరెస్ట్

మరికొందరు ప్రముఖులపై కేసు



**చిత్తూరు, ఆగస్టు 7 (మనం న్యూస్):** పుంగనూరు ఘటనపై పోలీసులు స్పీడ్ పెంచారు. ఈ దాడిలో చిత్తూరుకు చెందిన కీలక నేతల ప్రమేయం ఉందని అనుమానిస్తున్నారు. ఆ దిశగానే కేసులు నమోదు చేస్తూ దర్యాప్తు సాగిస్తున్నారు. ఇప్పటికే 62మందిని అరెస్టు చేసిన పోలీసులు మరికొందర్ని అరెస్టు చేసేందుకు రెడీ అవుతున్నారు. టీడీపీ అధినేత చంద్రబాబు పర్యటన సందర్భంగా పుంగనూరులో జరిగిన ఘర్షణల్లో చిత్తూరు జిల్లాకు చెందిన టీడీపీ లీడర్లపై కేసు నమోదయ్యాయి. అమర్‌నాథ్ రెడ్డి, నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి, గంటా నరహరి, చిన్నబాబుపై పోలీసులు కేసు నమోదు చేశారు. నరహరి వాహనంలో తనిఖీలు చేసినట్టు గన్, 1.5లక్షల రూపాయల డబ్బు, 3 మద్యం సీసాలు, పార్టీ కండువాలు గుర్తించినట్టు పోలీసులు చెప్పారు. గొడవల్లో వీళ్ల ప్రమేయం ఉందని అనుమానంతో వివిధ సెక్షన్‌ల కింద కేసులు నమోదు చేశారు. ఇప్పటికే 62 మందిని అరెస్టు చేసినట్టు పలమనేరులో అడిషనల్ ఎస్పీ కె.లక్ష్మీ ..మిగతా 2లో

## విద్యాశాఖలో కృత్రిమ మేధస్సు ప్రయోగం



విద్యాబోధనపై సీఎస్ సమీక్ష

పాఠశాల విద్యా,కళాశాల విద్యాశాఖలు తగిన కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేయాలని సీఎస్ సూచన

**అమరావతి, ఆగస్టు 7 (మనం న్యూస్):** రాష్ట్రంలో విద్యాశాఖలో కృత్రిమ మేధస్సు ఆధారిత విద్యాబోధన అంశం దాని కార్యాచరణపై సోమవారం వెలగపూడి రాష్ట్ర సచివాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కెఎస్.జవహర్ రెడ్డి రాష్ట్ర విద్యా శాఖ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా సిఎస్ మాట్లాడుతూ కృత్రిమ మేధస్సు ద్వారా విద్యాబోదనకు సంబంధించి ఏవిధంగా అమలు చేయాలనే దానిపై పాఠశాల విద్యా,కళాశాల విద్యాశాఖలు తగిన కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. దీని అమలుకు సంబంధించి ఇటు విద్యార్థుల్లోను, అటు ..మిగతా 2లో



## చంద్రబాబు హై వోల్టేజ్.. ముట్టుకుంటే షాకే

వైసిపి కార్యకర్తలా చిత్తూరు ఎస్పీ రిషాంత్ రెడ్డి

కండువా వేసుకోకుండానే పని చేస్తున్నారు

మండిపడ్డ టిడిపి నేత లోకేశ్

**కారంపూడి, ఆగస్టు 7 (మనం న్యూస్):** చంద్రబాబు హై వోల్టేజ్.. ముట్టుకుంటే షాక్ తప్పదని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ హెచ్చరించారు. అధికార పక్షం నేతలే బంద్‌లో పిలుపునిచ్చే వింత పరిస్థితి రాష్ట్రంలో నెలకొందని ఎద్దేవా చేశారు. ఒక్క ప్రాజెక్టు కట్టడం చేతగాని ఈ సీఎం.. చంద్రబాబుపై రాళ్ల దాడి చేయిస్తున్నారనని మండిపడ్డారు. పల్నాడు జిల్లా కారంపూడిలో నిర్వహించిన బహిరంగ సభలో లోకేశ్ మాట్లాడారు. చిత్తూరు ఎస్పీ రిషాంత్ రెడ్డి కండువా వేసుకోని వైసీపీ కార్యకర్త. వైసీపీ నేతల దాడులు ఎస్పీకి కనిపించడం లేవా? టీడీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత రిషాంత్ రెడ్డికి ..మిగతా 2లో

## చేనేత కుటుంబాలకు అండ కావాలి

ప్రభుత్వాలదే ఈ బాధ్యత : పవన్ కళ్యాణ్



**అమరావతి, ఆగస్టు 7 (మనం న్యూస్):** చేనేత కుటుంబాలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అండగా నిలవాలని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ అన్నారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. భారతదేశం హస్తకళలకు పుట్టినిల్లని.. అటువంటి కళల్లో ముఖ్యమైనది చేనేత కళ అని చెప్పారు. అగ్గి పెటటెలో పట్టే చీరను నేత కళాకారులు రూపొందిస్తే, ఆ గొప్పతనం చూసి ప్రపంచం ..మిగతా 2లో

## సామాన్యుల సేవే సంతృప్తినిచ్చింది

టిటిడి చివరి ధర్మకర్తల సమావేశంలో ఎస్వీ సుబ్బారెడ్డి



5

## మదనపల్లిలో ఘాతుకం..

మదరసాకు వెళుతున్న విద్యార్థి కిడ్నాప్

పెట్రోల్ పోసి నిప్పంటించి హత్యాయత్నం

మంటల్లో కాలుతూనే పరుగులు తీసిన బాధితుడు

జిల్లా ఆస్పత్రికి తరలించిన కుటుంబ సభ్యులు

అప్రమత్తమైన పోలీసులు...

వివరాలు.. 5లో



## అవినీతిరహిత పాలనకే ఢిల్లీ బిల్లు

న్యూఢిల్లీ, ఆగస్టు 7 : ఢిల్లీలో ఎలాంటి అవినీతికి తావులేని పాలన అందివ్వడం, అవినీతిపై పోరాటమే నేషనల్ క్యాపిటల్ టెరిటరీ ఆఫ్ ఢిల్లీ (అమెండమెంట్) బిల్లు 2023 ముఖ్య ఉద్దేశమని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా అన్నారు. గతవారం లోక్‌సభలో ఆమోదం పొందిన ఈ బిల్లును ఆయన సోమవారం మధ్యాహ్నం రాజ్యసభలో ప్రవేశపెట్టారు. అనంతరం బిల్లుపై చర్చ జరిగింది. పలువురు అధికార, విపక్ష పార్టీల నేతలు బిల్లుపై చర్చించారు. బిల్లును విపక్ష సభ్యులు తీవ్రంగా వ్యతిరేకించారు. అనంతరం బిల్లుపై జరిగిన చర్చకు అమిత్‌షా సమాధానమిస్తూ, సుప్రీంకోర్టు ఉత్తర్వులను బిల్లు ఉల్లంఘించలేదని చెప్పారు. ఢిల్లీలో పోస్టింగుల బదిలీల విషయంలో గతంలో ఎలాంటి గొడవలు లేవనని, ముఖ్యమంత్రులతో ఎలాంటి సమస్యలు ఉండేవి కావని అమిత్‌షా అన్నారు. 2015లో ఒక ఆందోళన తర్వాత ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని, కేంద్రం తమ హక్కులను లాక్కోవాలని చూస్తోందంటూ కొందరు మాట్లాడారని అన్నారు. అయితే ఆవిధంగా చేయాల్సిన పని కేంద్రానికి లేదని, దేశ ప్రజలు తమకు అధికారం, హక్కు ఇచ్చారని చెప్పారు. కాంగ్రెస్ పార్టీపై అమిత్‌షా విమర్శలు గుప్పిస్తూ, ఎమర్జెన్సీ తెచ్చేందుకు తాము రాజ్యాంగ సవరణలు చేపట్టడం లేదన్నారు. ప్రజాస్వామ్యంపై మాట్లాడే హక్కు వారికి లేదన్నారు. ఢిల్లీలో సర్వీసులతో అన్ని అంశాలపైన పార్లమెంటుకు అధికారం ఇస్తూ గతంలోని కాంగ్రెస్ ప్రభుత్వమే రాజ్యాంగ సవరణ చేసిందన్నారు. తాము తీసుకువచ్చిన ఢిల్లీ సర్వీసుల బిల్లు ప్రధాన ఉద్దేశం అవినీతిపై పోరాడేందుకేనని స్పష్టం చేశారు. ఢిల్లీలో సీనియర్ అధికారుల పోస్టింగులు, బదలీలకు సంబంధించిన అధికారాలను ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్‌కు అప్పగిస్తూ కేంద్రం ఇటీవల తీసుకువచ్చిన ఆర్డినెన్స్ స్థానే తీసుకు వచ్చిన ఈ బిల్లును కేజీవ్రాల్ సారథ్యంలోని ఆప్ ప్రభుత్వం మొదట్నించీ వ్యతిరేకిస్తుంది. రాజ్యసభలో బిల్లును ఓడించేందుకు గత రెండు నెలుగా కేజీవ్రాల్ విపక్ష పార్టీల సహకారం కోరుతున్నారు. 26 విపక్ష పార్టీలతో కూడిన ఎ.ఔ.ఆ.ఎ.ం. కూటమి కేజీవ్రాల్‌కు మద్దతు ప్రకటించగా, రాజ్యసభలో బిల్లును నెగ్గించుకునేదుకు బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే పట్టుదలగా ఉంది. లోక్‌సభలో గత వారం ఆమోదం పొందిన ఈ బిల్లుపై రాజ్యసభలో చర్చ పూర్తి కాగానే ఓటింగ్ ఉంటుంది.

## అంతరిక్షంలో ట్రాఫిక్ జామ్

శ్రీహరికోట, ఆగస్టు 7 (మనం న్యూస్): సువిశాలాకాశంలో ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. అంతరిక్షంలో ఉపగ్రహాలకు చెందిన వ్యర్థాలుఎక్కువయ్యాయి. ఇస్రో దీనిపై ఇటీవల ఓ స్టడీ చేసింది. స్పేస్‌లో దాదాపు 27వేల వస్తువులు ఉన్నట్లు గ్రహించింది. దీంట్లో 80 శాతం వరకు ఉపగ్రహ శిథిలాలే ఉంటాయని ఇస్రో పేర్కొన్నది. 10 సెంటీమీటర్ల కన్నా తక్కువ సైజ్‌లో ఉన్న వస్తువులు దాదాపు లక్షల సంఖ్యలో ఉంటాయని ఇస్రో చీఫ్ సోమనాథ్ తెలిపారు. యాంటీ శాటిలైట్ పరీక్షల ద్వారా ఏర్పడిన అంతరిక్ష వ్యర్థాలు కూడా ఎక్కువగా ఉన్నట్లు ఇస్రో అంచనా వేసింది. చైనా, అమెరికా, ఇండియా, రష్యాకు చెందిన పరీక్షల వల్ల ఆ వ్యర్థాలు ఏర్పడినట్లు తెలుస్తోంది. అంతరిక్షంలో వ్యర్థాలన్నీ జామ్ కావడం వల్లే.. జూలై 30వ తేదీన నిర్వహించిన పీఎస్ఎల్వీ పరీక్ష ఆలస్యమైందని ఇస్రో పేర్కొన్నది. శ్రీహరికోటపై ఉన్న అంతరిక్ష ప్రాంతంలో వ్యర్థాలు చాలా ఉన్నాయని, అందుకే రాకెట్ ప్రయోగాన్ని ఒక నిమిషం ఆలస్యంగా నిర్వహించామని ఇస్రో చీఫ్ తెలిపారు. ఉదయం 6.30 నిమిషాలకు చేపట్టాల్సిన ప్రయోగాన్ని.. ఉదయం 6.31 నిమిషాలకు చేపట్టామన్నారు. 500 కిలోమీటర్ల దూరంలో ఉన్న భూకక్ష్యలో స్పేస్ వస్తువులు జామైనందు వల్లే ఆ ప్రయోగం ఆలస్యం జరిగిందని సోమనాథ్ తెలిపారు. యూఎస్ స్పేస్ కమాండ్ అంచనా ప్రకారం 10 సెంటీమీటర్ల సైజు కన్నా పెద్ద సైజులో 26,783 అంతరిక్ష వ్యర్థాలు ఉన్నట్లు తెలుస్తోంది. 40శాతం స్పేస్ వ్యర్థాలు అమెరికాకు చెందినవే ఉన్నాయి. ఇక రష్యాకు చెందినవి 28 శాతం, చైనాకు చెందినవి 19 శాతం ఉన్నట్లు ఇస్రో తన రిపోర్టులో తెలిపింది. ఇండియా వల్ల ఏర్పడిన అంతరిక్ష వ్యర్థాలు 217 వస్తువులు మాత్రమే, అంటే అది కేవలం 0.8శాతం మాత్రమే అని ఇస్రో తన రిపోర్టులో వెల్లడించింది.

## మణిపూర్ ఘటనలపై సుప్రీం కీలక నిర్ణయం

న్యూఢిల్లీ, ఆగస్టు 7 : మణిపూర్ హింసాత్మక ఘటనలపై సుప్రీంకోర్టు సోమవారం కీలక నిర్ణయం తీసుకుంది. కేసుల విచారణతో పాటు బాధితుల సహాయ, పునరావాస పర్యవేక్షణకు ముగ్గురు హైకోర్టు మాజీ మహిళా న్యాయమూర్తులతో ఒక కమిటీని అత్యున్నత న్యాయస్థానం నియమించింది. ముగ్గురు సభ్యుల కమిటీలో జస్టిస్ గీతా మిట్టల్ (జమ్మూకశ్మీర్ హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి), జస్టిస్ షాలిని జోషి (ముంబై హైకోర్టు మాజీ న్యాయమూర్తి), జస్టిస్స ఆశా మీనన్ (ఢిల్లీ హైకోర్టు మాజీ న్యాయమూర్తి) ఉంటారని తెలిపింది. చట్టపాలనపై విశ్వసనీయతను పునరుద్ధరించేందుకే ఈ కమిటీని ఏర్పాటుచేస్తున్నామని సీజేఐ డీవై చంద్రచూడ్, జస్టిస జేబీ పార్దీవాలా, జస్టిస్ మనోజ్ మిశ్రాలతో కూడిన ధర్మాసనం తెలిపింది.మణిపూర్ హింసపై సీబీఐ విచారణను మాజీ ఐపీఎస్ అధికారి దత్తాత్రేయ పడ్‌సాలగీకర్ పర్యవేక్షిస్తారని ధర్మాసనం తెలిపింది. వివిధ రాష్ట్రాలకు చెందిన కనీసం ఐదుగురు డిప్యూటీ సూపరింటెడెంట్ స్థాయి అధికారులు సీబీఐలో ఉంటారని పేర్కొంది. సీబీఐకి బదలీ చేయని కేసుల వ్యవహారం 42 సిట్‌లు చూసుకుంటాయని, మణిపూర్‌కు సంబంధం లేని డీఐజీ ర్యాంకు అధికారులు ఈ సిట్‌లను పర్యవేక్షిస్తారని, ఒక్కో ఆఫీసర్ ఆరు సిట్‌లను పర్యవేక్షిస్తారని, విచారణ సజావుగా సాగేందుకు ఈ చర్యలు ఉపకరిస్తాయని ధర్మాసనం స్పష్టం చేసింది. మణిపూర్ హింసపై దాఖలైన పిటిషన్లపై గత విచారణలో సుప్రీం విచారణ సందర్భంగా ఇచ్చిన ఆదేశాల మేరకు ఆ రాష్ట్ర డీజీపీ రాజీవ్ సింగ్ సోమవారంనాడు ధర్మాసనం ముందు హాజరయ్యారు. మణిపూర్ హింస, నివారణకు తీసుకున్న చర్యలపై సుప్రీంకోర్టుకు ఆయన వివరించారు. హింసాత్మక ఘటనలపై జిల్లా ఎస్పీల నేతృత్వంలో సిట్‌ల ఏర్పాటుకు సిద్ధమని రాజీవ్ సింగ్ కోర్టు దృష్టికి తెచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తరపున అటార్నీ జనరల్ ఆర్ వెంకటరమణి, సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా ధర్మసానం ముందు హాజరయ్యారు. గత విచారణలో సుప్రీంకోర్టు ఆదేశించిన నివేదికలను సమర్పించారు.

## వందేభారత్‌పై ఆగని దాడులు

లక్నో, ఆగస్టు 7 : దేశంలో సెమీ హైస్పీడ్ రైలు వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌పై వరుస దాడులు కొనసాగుతున్నాయి. కొందరు ఆకతాయిలు రైలుపై రాళ్లదాడికి పాల్పడుతున్నారు. తాజాగా వందేభారత్‌పై మరోసారి రాళ్లదాడి జరిగింది. ఉత్తరప్రదేశ్ లోని బారాబంకిలో వందే భారత్ రైలుపై గుర్తు తెలియని వ్యక్తులు రాళ్లు రువ్వారు గోరఖ్ పూర్ నుంచి లఖ్ నవూకు వెళ్తున్న రైలుపై బారబంకిలోని సఫేదాబాద్ రైల్వే స్టేషన్ సమీపంలో కొందరు ఆకతాయిలు రాళ్లు విసిరారు. ఈ దాడిలో ఓ కోచ్ కిటికీ అద్దం పగిలింది. ఘటనపై రైల్వే రక్షణ దళం కంట్రోల్ రూమ్‌కు సమాచారం అందించింది. దీంతో బారాబంకి రైల్వే పోలీసులు ఘటనా స్థలికి చేరుకొని విచారణ చేపట్టారు. కాగా, గత నెల 27వ తేదీన కూడా వందే భారత్ రైలుపై రాళ్ల దాడి జరిగింది. ఆగ్రా రైల్వే డివిజన్ లోని భోపాల్ నుంచి ఢిల్లీలోని నిజాముద్దీన్ స్టేషన్ వరకు నడుస్తున్న వందేభారత్ రైలుపై కొందరు ఆకతాయిలు రాళ్లు రువ్వారు. ఈ దాడిలో అ7 కోచ్‌లోని సీట్ నంబర్ 1314 కిటికీ అద్దాలు ధ్వంసమయ్యాయి. ఘటనపై రైల్వే బృందం విచారణ చేపట్టింది.

# మీ జగన్‌లో కల్మషం లేదు

(మొదటిపేజీ తరువాయి)

ఇస్తున్నాం. ఇప్పటికి వారం అయిపోయింది. ఆరోజే కలెక్టర్‌కు ఒక వారం తర్వాత నేను వస్తాను. నేను వచ్చే సమయానికల్లా ఏ ఒక్కరూ కూడా నాకు అందాల్సిన సహాయం అందలేదు అన్న మాట వినపడకూడదు అని చెప్పి ఆదేశాలిచ్చాం. ఎప్పుడు ఎక్కడ ఏ ఇబ్బంది వచ్చినా ఇదే మాదిరిగా ఎప్పుడూ కూడా స్పందిస్తూ వస్తున్నాం. ఇదే ప్రొటోకాల్‌ను ఫాలో అవుతున్నాం. వరదల్లోనే మనం కూడా వచ్చి అధికారులంతా కూడా నాతోనే తిరుగుతూ ఫొటోలు తీసుకొని ప్రచారంకోసం ప్రయత్నం చేయడం అన్నది సరైన పద్ధతి కాదు. దాని వల్ల ప్రజలకు జరగాల్సిన మంచి జరగకుండా పోతుంది. పైగా అధికారులను నా చుట్టూ తిప్పుకోవడం తప్ప దాని వల్ల జరిగే మంచేమీ ఉండదు పబ్లిసిటీకి తక్కువ ప్రాధాన్యత, పనికి ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చే కార్యక్రమంలో భాగంగానే ఒక వారం వాళ్లకందరికీ టైమ్ ఇచ్చాం. మళ్లీ ఈరోజు ఇక్కడికి వచ్చి కలెక్టర్ బాగానే పని చేశాడా? అందాల్సినవి అన్నీ కూడా అందాయా? ఏ ఒక్క ఇంట్లో అయినా కూడా నీళ్లు వచ్చి, ఆ ఇంట్లో నీళ్లు వచ్చిన తర్వాత ఆ ఇంటికి రూ.2 వేలు డబ్బులు ఇవ్వకపోయి ఉంటే అది మన తప్పు అని చెప్పి కూడా చెప్పడం జరిగింది. దేవుని దయ వల్ల కలెక్టర్ కూడా బాగానే స్పందించాడు. బాగానే పని చేశాడు. ఎక్కడా కూడా ఏ ఒక్కరూ కూడా అటువంటి పరిస్థితి ఉంది అన్న మాట వినపడలేదు. ఇది ఒక మంచి వాతావరణం. నీళ్లు ఇంట్లోకి వస్తే రూ.2 వేలు డబ్బులు ఇవ్వాలి. 5 రకాల రేషన్ కూడా సప్లయ్ చేయాలని కలెక్టర్లకు చెప్పాం. నీళ్లు రాకపోయినా కటాఫ్ అయిన గ్రామాల్లోని వారికి కూడా రేషన్ కచ్చితంగా అందాలి అని చెప్పడం జరిగింది. అదే రకంగానే ఇళ్లు ఏదైనా డ్యామేజ్ అయినపోయిన పరిస్థితిలో ఏదైనా ఉంటే పాక్షికంగా ధ్వంసం అయిందా లేదా సంపూర్ణంగా అయ్యిందా అన్న వర్గీకరణ లేకుండా కచ్చితంగా 10వేల రూపాయలు పేద వాడికి చేతిలో పెడితే తప్ప, వాళ్లు గుడిసెలు మళ్లీ వేసుకొనే పరిస్థితి కూడా ఉండదు. ఎన్యుమరేషన్ చేసి గ్రామ సచివాలయాల్లో ట్రాన్స్‌పరెంట్‌గా పేర్లన్నీ పెట్టి ఏ ఒక్కరైనా కూడా మిస్ అయిపోతే మాత్రం.. కచ్చితంగా మళ్లీ పేర్లు యాడ్ చేసే కార్యక్రమం కూడా కలెక్టర్లను మానవతా దృక్పథంతోనే వ్యవహరించండి అని చెప్పడం జరిగింది. ఇవన్నీ కూడా బహుశా ఇంతకు ముందు ఎప్పుడూ జరగని విధంగా, వరదలు వచ్చినప్పుడు ప్రభుత్వం స్పందించే తీరులో దేశానికి ఒక ఎగ్జాంపుల్‌గా ఉండేటటుగా చూపించగలిగాం. దేవుని దయతో చేయగలుగుతా ఉన్నాం. కానీ ఒకే ఒక్క ఏరియాలో నేను కూడా మీ అందరి దగ్గరి నుంచి కూడా అనుకున్నంత వేగంగా చేయలేకపోయిన పని ఒకటుంది. అది ఆర్ అండ్ ఆర్ ఇప్పించడం. అది నా చేతుల్లో ఉండే పని కాదు కాబట్టి నేను కూడా కష్టపడాల్సి వస్తోందంది. ఈ విషయంలో ఢిల్లీమీద ఆధారపడాల్సి వస్తోంది. కాబట్టి, వాళ్ల మీద ఎక్కువ ఒత్తిడి తీసుకొచ్చే కార్యక్రమం చేతనైన కాడికి చేస్తూనే ఉన్నాను. అడుగులు ముందుకు వేస్తానే ఉన్నాం.

మూడు సంవత్సరాల్లో పూర్తి డ్యాంను నింపుతారు. అందులో మొదటి స్టేజ్ మొదటి సంవత్సరంలో 41.15 మీటర్లకు నింపుతారు. డ్యామ్లోకి పూర్తిగా నీళ్లు నింపేశారంటే డ్యామ్ సెక్యూరిటీ దెబ్బ తింటుంది అని సీడబ్ల్యూసీ సెక్యూరిటీ నారమ్స్ చెప్తున్నాయి. దీనికి సంబంధించిన సర్క్యులర్ కూడా ఉంది. 3 ఫేజుల్లో డ్యామ్‌ను ఫస్ట్ ఇంత, తర్వాత ఇంత, తర్వాత ఇంత అని మూడు సంవత్సరాల్లోమూడు ఫేజుల్లో నింపుకుంటూ పోవాలి. అప్పుడే డ్యామ్ పటిష్టంగా నిలబడుతుంది. చిన్నచిన్న రిపేర్లు ఏవైనా ఉంటే కూడా తెలిసిపోతుంది. అప్పుడు రిపేర్లు చేయవచ్చు. డ్యామ్ ఇబ్బంది లేకుండా చూసుకోవచ్చు అని సీడబ్ల్యూసీ సెక్యూరిటీ నార్మ్సులో రాసి ఉన్న లేఖలను చూపిస్తా ఉన్నారు. దాని తగ్గట్టుగానే 41.15 మీటర్లకు సంబంధించి మొట్ట మొదటగా ఫస్ట్ నీళ్లు నింపే కార్యక్రమం చేస్తారు. మనం ఈ 41.15 నింపితే కటాఫ్ అయిపోయే ఊర్లు, కటాఫ్ అయిపోయే గ్రామాలు కూడా ఇంకా ఉంటాయి. అటువంటి పరిస్థితుల్లో ఆ గ్రామాలను కూడా ఫస్ట్ ఫేజ్లోనే తీసుకొని రాకపోతే ఆ ఊర్లకు పోవడానికి ఇబ్బంది అవుతుంది. రోడ్లు కూడా ఉండవు. పోవడానికి యాక్సెస్ కూడా ఉండదు ఆ ఊర్లకు అని మనం మళ్లీ కేంద్ర ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకొని వచ్చి మనం లిడార్ సర్వే చేయించి మళ్లీ 48 హ్యాబిటేషన్స్‌ను, 32 గ్రామాల్లో 48 హ్యాబిటేషన్స్‌ను మళ్లీ యాడ్ చేయించాం. దీనికి కేంద్ర కేబినెట్ ఆమోదంకోసం కిందా మీదా పడుతున్నాం. కుస్తీలు పడుతున్నాం. ఇదంతా మీ అందరికీ కూడా తెలిసిందే. మన ఖర్మేంది అనంటే, ఇదంతా ఎందుకు స్టార్ట్ అయిందంటే ఇంతకు ముందు ప్రభుత్వం 2013-2014 రేట్లతోనే మేము ఈ ప్రాజెక్టును పూర్తి చేస్తాం అని అండర్టేకింగ్ ఇచ్చింది. ఈ పోలవరం కట్టే బాధ్యత మాకిస్తే చాలు.. మేము 2013-14 రేట్లతోనే మేము పూర్తి చేస్తామని ఒక అండర్ టేకింగ్ ఇచ్చారు. అండర్ టేకింగ్ ఇచ్చిన ఆ పరిస్థితుల్లో వాళ్లు అంతకన్నామేం డబ్బు ఇవ్వము, ఎందుకు ఇవ్వాలి, ఇదిగో మీ ముఖ్యమంత్రి, మీ వాళ్లే సంతకం పెట్టారు అని కేంద్రం వాళ్లు చెప్పడం మొదలుపెట్టారు. మేము డైరెక్ట్‌గా మోడీ గారి దగ్గరకు, కేంద్ర మంత్రులవద్దకు వెళ్లి వారికి అన్ని రకాలుగా తెలియజేశాం. గత ఏడాదిలో, మనం 2022లో మనం ఉన్నాం. 2013-14 రేట్ల ప్రకారం ప్రాజెక్టు పూర్తి చేయాలి అనంటే ఎట్లా చేయగలుగుతారు? ఆర్అండ్ ఆర్కు కూడా వాళ్లిచ్చే ప్యాకేజీలు కూడా మారిపోతాయి. 18 సంవత్సరాలు వచ్చే వయసు వాళ్లు కూడా సంఖ్యాబలం కూడా పెరిగిపోతుంది. అన్నీ కూడా మారిపోతాఉంటాయి. ఎల్పీ మారుతుంది, ఆర్అండ్ఆర్ మారుతుంది. కన్‌స్ట్రక్షన్ కాస్ట్ మారుతుంది. అన్నీ కూడా మారుతున్నాయి. మీకు తెలియంది ఏముంది? శ్రీశైలం ప్రాజెక్టు ఎంతటితో స్టార్ట్ చేశారు? ఎంతతో ఎండ్ అయిపోయింది? ఇవన్నీ తెలిసి ఉండి కూడా 2013-14 తోనే మీరు ఎలా పూర్తి చేస్తారు.ఆ రేట్లతోనే పూర్తి చేయగలుగుతాము అని వాళ్లెవరో అడగడం ఏంది? మీరేదో దాన్ని ఒప్పుకోవడం ఏంది? 2022లో మేం అంతకన్నా డబ్బులు ఇవ్వము అని చెప్పడం ఏంది? కరెక్టా మీరు చేసేది అని చెప్పి కేంద్ర ప్రభుత్వాన్ని కూడా గట్టిగా నిలదీస్తూ కూడా దాన్ని అర్థమయ్యేట్లుగా చెప్పడం జరిగింది. ఈ అధ్యయనం చేసిన తర్వాత ఇప్పుడు కొత్త డయాఫ్రం వాల్ కట్టాలని నిర్ణయం తీసుకున్నారు. ఈలోగా మనం కాఫర్ డ్యాంలు పూర్తిచేశాం. మరోవైపు స్పిల్వేనుఏ పూర్తిచేసిన దానిమీదుగా నీళ్లని పంపిస్తున్నాం. నీళ్లన్నీ ఇటువైపు నుంచి రాకుండా స్పిల్వే మీదుగా పోయేట్టుగా చేశాం. ఇవన్నీ మనం చేయగలిగాం. సో ఇవన్నింటి వల్ల గత ప్రభుత్వం చేసిన తప్పులవల్ల ప్రాజెక్టు మనం అనుకున్నంత స్పీడ్లో ముందుకు వెళ్లలేకపోయింది. ఇప్పుడు వీటన్నింటినీ అధిగమించి ఇప్పుడు దేవుని దయ వల్ల కొంచం గాడిలోపడింది. 2025 ఖరీఫ్కల్లా కచ్చితంగా పోలవరం ప్రాజెక్టు పూర్తి చేసి నీళ్లు కూడా పెట్టే పరిస్థితి వస్తుంది. 2025 జూలై, ఆగస్టులో 41.15 మీటర్లలో నీళ్లు పెట్టే పరిస్థితి కూడా దేవుని దయ వల్ల కచ్చితంగా ఏర్పడుతుంది.

# వైఎస్ నిర్వాకంతో పోలవరం పదేళ్లు ఆలస్యం

(మొదటిపేజీ తరువాయి)

పనులు మాత్రమే జరిగాయని విమర్శించారు. రైతులకు పరిహారం ఇవ్వలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. పొరుగు రాష్ట్రాలతో వివాదాలూ పరిష్కారం కాలేదన్నారు. 'ఐఐటీహెచ్ నివేదిక మేరకు వైసీపీ వల్లే డయాఫ్రమ్ వాల్ దెబ్బతింది. పోలవరం ఆపేందుకు గతంలో జగన్ ఎన్నో ప్రయత్నాలు చేశారు. కేంద్రం ఆమోదించకుండా దిల్లీలో జగన్ లాబీయింగ్ చేశారు. అబద్ధాలతో పోలవరం మీద పుస్తకాలు ప్రచురించారు. జగన్ వచ్చాక కమీషన్ల కోసం గుత్తేదారులను మార్చారు. గుత్తేదారును మార్చేందుకు జగన్ బంధువుతో విచారణ చేయించారు. ప్రాజెక్టు నిర్మాణంలో మా హయాంలో అవినీతి లేదని కేంద్రం చెప్పింది. 2020లో వచ్చిన 22 లక్షల క్యూసెక్కుల వల్ల డయాఫ్రం వాల్ దెబ్బతింది. కాఫర్ డ్యామ్ గ్యాప్లు పూర్తి చేయకే ఈసీఆర్ఎఫ్ డ్యామ్ వద్దకు నీరు వెళ్లింది. జగన్ వచ్చాక ఏడాదిన్నరపాటు ప్రధాన డ్యామ్ దగ్గర పనులు చేయలేదు' అని చంద్రబాబు విమర్శించారు. పోలవరం ప్రాజెక్టు ఇతర నదులతో అనుసంధానించాలని పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా చంద్రబాబు ప్రభుత్వాన్ని వివరణ కోరారు. చింతలపూడి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు వద్ద టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు సెల్ఫీ ఛాలెంజ్ విసిరారు. గత ప్రభుత్వ హయాంలో రూ. 4909 కోట్లతో పనులకు శ్రీకారం చుట్టినట్లు చెప్పారు. టీడీపీ హయాంలోనే రూ.2289 కోట్లు ప్రాజెక్టు కోసం ఖర్చు చేశామన్నారు.

సీఎం జగన్ అప్పట్లో ముద్దులు పెట్టి.. ఇప్పుడు పిడిగుద్దులు గుద్దుతున్నారని చంద్రబాబు దుయ్యబట్టారు. వైసీపీ పాలనలో కరెంట్ ఛార్జీలను 8 సార్లు పెంచారని ధ్వజమెత్తారు. తూర్పుగోదావరి జిల్లా దేవరపల్లిలో చంద్రబాబు రోడ్ షో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీడీపీ శ్రేణులు, అభిమానులు పెద్దఎత్తున తరలివచ్చారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడారు. టీడీపీ అధికారంలోకి వస్తే కరెంట్ ఛార్జీలు పెంచమని హామీ ఇచ్చారు. మందుబాబుల బలహీనత గుర్తించి జగన్ ప్రభుత్వం మద్యం ధర పెంచుతోంది. పైగా నాసిరకం మద్యం సరఫరా చేస్తున్నారు. జగన్ పాలనలో గోదావరి నది తీర గ్రామాల్లోనూ ఇసుక దొరకని దుస్థితి నెలకొంది. ఇక్కడి ఇసుక హైదరాబాద్, చెన్నై, బెంగళూరు పోతోంది. ఏటా జాబ్ క్యాలెండర్ అన్నారు.. ఒక్కరికైనా జాబ్ వచ్చిందా? టీడీపీ మళ్లీ అధికారంలోకి వస్తే ప్రపంచంలోని అన్ని కంపెనీలనూ మీ ఇంటివద్దకే తీసుకువస్తా. ఇంటినుంచి పనిచేసుకునే అవకాశం కల్పిస్తా. రాష్ట్ర భవిష్యత్తు మార్చే శక్తి యువతకు ఉంది. రాష్ట్రంలో ఏం జరుగుతుందో యువత తెలుసుకోవాలి. యువతకు జాబ్ రావాలంటే బాబు రావాలి. పేదరిక నిర్మూలనే నా జీవిత ఆశయం' అని చంద్రబాబు స్పష్టం చేశారు.

# పుంగనూరు ఘటనపై పోలీసుల స్పీడ్

(మొదటిపేజీ తరువాయి)

పేర్కొన్నారు. సాగునీటి విధ్వంసంపై టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు నిర్వహిస్తున్న పర్యటనలో ఉద్రిక్తత చోటు చేసుకుంది. పుంగనూరు మీదుగా తిరుపతి వెళ్తున్న టైంలో పోలీసులకు, టీడీపీ కార్యకర్తలకు మధ్య ఘర్షణ జరిగింది. దీనిపై కేసులు రిజిస్టర్ చేసిన పోలీసులు 62 మంది టీడీపీ నాయకులను, కార్యకర్తలను అరెస్టు చేశారు. చిత్తూరు జిల్లా ఎస్పీ రిశాంత్ రెడ్డి ఆదేశాలతో ఘటనకు సంబంధించి దాడికి పాల్పడిన నిందితులను గుర్తించి వారిపై కేసులు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఏఎస్పీ చెప్పారు. ముందుగా చెప్పిన ప్లాన్‌లో లేకున్నప్పటికీ చంద్రబాబు రోడ్ షో ను పుంగనూరు టౌన్‌కు మళ్లించడానికి ముందుగా రొంపిచర్లలో 4వ తేదీన పుంగనూరు టీడీపీ ఇంఛార్జ్ చల్లా బాబు(చల్లా రామచంద్రారెడ్డి) సమావేశం ఏర్పాటు చేశారు. ఈ మీటింగ్‌లో టీడీపీ కార్యకర్తలను ప్రేరేపించినట్టు పిఏ గోవర్ధన్ రెడ్డి చెప్పారని తెలిపారు. ఈ సంఘటనకు సంబంధించి పుంగనూరు టీడీపీ ఇంచార్జి చల్లా రామచంద్రా రెడ్డిని ఏ1గా పోలీసులపై దాడికి పాల్పడి రాళ్లు, బీరు బాటిళ్లు విసిరి గాయపరిచారని, ఒక పోలీసు వాహనం, మరొక టీయర్ గ్యాస్ వాహనానికి నిప్పు పెట్టిన వారిపై వివిధ సెక్షన్లతో కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. త్వరలోనే పుంగనూరు టీడీపీ ఇంఛార్జ్ చల్లా బాబును అరెస్టు చేసి రిమాండ్‌కు తరలిస్తామని. ఈ కేసులో మరికొంత మంది నిందితులను అరెస్టు చేయాల్సి ఉందని అడిషనల్ ఎస్పీ కే.లక్ష్మి స్పష్టం చేశారు. పుంగనూరులో చంద్రబాబు ప్రాజెక్టుల యాత్ర సందర్భంగా ఏర్పడిన ఉద్రిక్త పరిస్థితులపై చిత్తూరు ఎస్పీ రిషాంత్ రెడ్డి కూడా చంద్రబాబుదే తప్పని ప్రకటించారు. తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడు రెచ్చగొట్టడం వల్లే దాడులు జరిగాయని ప్రాథమికంగా నిర్ధారించామని ఎస్పీ రిషాంత్ రెడ్డి తెలిపారు. అన్నమయ్య జిల్లాలో ములకలచెరువు గ్రామంలో కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించిన చంద్రబాబు నాయుడు తంబళ్లపల్లె ఎమ్మెల్యేను రావణ అని సంబోధించారని తెలిపారు. దీంతో వైఎస్ఆర్‌సీపీ కార్యకర్తలు నిరసన తెలిపేందుకు నిర్ణయించుకున్నారన్నారు.

## మీ పాటనై వెళ్లొస్తానమ్మో..

(మొదటిపేజీ తరువాయి)

విలపించారు. గద్దర్ అంత్యక్రియల నేపథ్యంలో మహాబోధి విద్యాలయం జనసంద్రంగా మారింది. అంతిమ సంస్కారాలకు రాజకీయ నాయకులు, మేధావులు, కవులు, కళాకారులు భారీగా తరలి వచ్చారు. ప్రజా యుద్ధనౌక, విప్లవ వాగ్గేయకారుడు గద్దర్ అంత్యక్రియలు బౌద్ధ మత పద్ధతిలో జరిగాయి. ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు ముగిశాయి. గద్దర్ ఆఖరి కోరిక మేరకు అల్వాల్‌లోని మహాబోధి స్కూల్ గ్రౌండ్లో అంత్యక్రియలు జరిపారు. గతకొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన అపోలో ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం మధ్యాహ్నం తుదిశ్వాస విడిచారు. గద్దర్ అంత్యక్రియలకు అభిమానులు, కవులు, కళాకారులు భారీగా తరలివచ్చి నివాళి అర్పించారు. అయితే స్కూల్‌లోకి ఎక్కువ మంది వెళ్లడానికి అవకాశం రాలేదు. స్థలం సరిపోదని పోలీసులు చెప్పినా వినకుండా రావడంతో వారిని అదుపు చేసేందుకు పోలీసులు లాఠీఛార్జ్ చేయాల్సి వచ్చింది. పోలీసుల తీరుపై గద్దర్ అభిమానులు ఆగ్రహం వ్యక్తం చేశారు.





## గద్దరన్న ఇక లేరంటే నమ్మలేకపోతున్నా..

- కన్నీళ్లు పెట్టుకున్న పవన్ కల్యాణ్

**హైదరాబాద్, ఆగస్టు 7 (మనం న్యూస్):** ప్రజా యుద్ధ నౌక గద్దర్‌కు మరణం లేదన్నారు జనసేన పార్టీ చీఫ్, పవర్ స్టార్ పవన్ కళ్యాణ్. తన ఆట, పాటలతో కోట్లాది మంది ప్రజలను చైతన్యవంతం చేసిన గాయక యోధుడు గద్దర్ అని కొనియాడారు. లాల్ బహదూర్ స్టేడియంలో ప్రజల సందర్శనార్థం ఏర్పాటు చేసిన గద్దర్ భౌతిక కాయాన్ని సందర్శించారు పవన్ కళ్యాణ్. ఆయనకు నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారికి తాను ఉన్నానంటూ ధైర్యం చెప్పారు పవన్ కళ్యాణ్. గద్దర్ మరణం యావత్ తెలంగాణ సమాజానికే కాదు ఆంధ్ర ప్రదేశ్ సమాజానికి, యావత్ దేశానికి తీరని లోటుగా పేర్కొన్నారు జనసేన పార్టీ చీఫ్. గద్దర్ లేక పోవడం తనకు పెద్ద నష్టమేనని వాపోయారు పవన్ కళ్యాణ్. తన జీవితమంతా పాట కోసం బతికిన వ్యక్తి. ఇలాంటి గాయకుడు మళ్లీ పుడతానని తాను అనుకోవడం లేదన్నారు జనసేనాని. మా ఇద్దరి మధ్య కొన్నేళ్ల అనుబంధం ఉంది. ఆయన ఆట, పాటలు తనను ఎంతగానో ప్రభావితం చేస్తూ వచ్చాయని, ఆస్పత్రిలో చేరారని తెలుసుకుని పలకరించి వచ్చాను. ఆపరేషన్ అయ్యాక తిరిగి కలుస్తానని చెప్పానని అన్నారు పవన్ కళ్యాణ్. ఇంతలోపే ఇలాంటి వార్త వినాల్సి వస్తుందని తాను అనుకోలేదన్నారు. లోకం ఉన్నంత దాకా ఈ వీరుడు బతికే ఉంటాడని అన్నారు.

## చంద్రబాబు హై వోల్టేజ్.. ముట్టుకుంటే షాకే

(మొదటిపేజీ తరువాయి)

ఆపరేషన్ చేయించి అన్నీ కనిపించేలా చేస్తాం. సీఎం జగన్కు పని తక్కువ.. ప్రచారం ఎక్కువ. దిశ చట్టం, గన్ కంటే ముందు జగన్ వస్తారన్నారు.. కానీ ఏమీ చేయటం లేదు. వెల్దుర్తి మండలం బోదలవీడు గ్రామంలో వైసీపీ ఉప సర్పంచి.. ముగ్గురు మహిళలపై దాడి చేస్తే చర్యలు లేవు. రోడ్డుపై కొట్టి మళ్లీ ఎదురు కేసు పెట్టారు. పూటకో అత్యాచారం, రోజుకో హత్య రాష్ట్రంలో జరుగుతోంది. లక్ష రూపాయలు విలువైన చెప్పులు వేసుకుని, వెయ్యి రూపాయల విలువైన వాటర్ బాటిల్ నీరు తాగుతూ.. తాను పేదవాడినని జగన్ చెబుతారు. నాలుగు చోట్ల రాజ భవనాలు ఉన్న జగన్.. పేదవారా? కరెంట్ ఛార్జీలు నాలుగు సార్లు, ఆర్టీసీ ఛార్జీలు మూడుసార్లు పెంచి బాదుడే బాదుడు. చెత్తపై పన్ను వేసే చెత్త ప్రభుత్వం ఇది. ప్రతి చోటా ఫొటో వేసుకునే జగన్... కరెంటు బిల్లు, గ్యాస్ బిల్లుపై ఎందుకు వేసుకోరు?'' అని లోకేశ్ నిలదీశారు.

## చేనేత కుటుంబాలకు అండ కావాలి

(మొదటిపేజీ తరువాయి)

అబ్బురపడిందన్నారు. నేడు 'చేనేత దినోత్సవం' జరుపుకొంటున్న శుభ తరుణంలో తన తరపున, జనసేన తరపున ఈ రంగంలో ఉన్న ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఆధునిక కాలంలో కాస్తంత మసకబారిన ఈ చేనేత కళకు పూర్వ వైభవం తీసుకురావడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతోపాటు ప్రజలు సైతం తమ వంతు కృషి చేయాలని చెప్పారు. ప్రజలంతా విధిగా వారంలో ఒక రోజైనా చేనేత వస్త్రాలను ధరించాలన్నారు. ఘన చారిత్రక నేపథ్యం కలిగిన చేనేతకు బ్రాండ్ అంబాసిడర్ గా తనను అంకితం చేసుకోవడం అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు.. ఈ కళనే నమ్ముకుని, ఈ కళను సజీవంగా నిలుపుతూ జీవిస్తున్న చేనేత కుటుంబాలను ప్రభుత్వాలు ఆసరాగా ఉండాలని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు.

## విద్యాశాఖలో కృత్రిమ మేధస్సు ప్రయోగం

(మొదటిపేజీ తరువాయి)

తల్లిదండ్రుల్లోను పూర్తి స్థాయిలో కెపాసిటీ బిల్డింగ్ చేయాల్సి ఉంటుందని తెలిపారు. అలాగే ఇందుకు సంబంధించి టెక్నికల్ బోర్డులను కూడా ఏర్పాటు చేయాల్సి ఉంటుందని దానిపై తగిన ప్రతిపాదనలను పంపాలని సిఎస్ జవహర్ రెడ్డి విద్యాశాఖ అధికారులను ఆదేశించారు.నేడు మొబైల్ యాప్‌ల నుండి ఆన్‌లైన్ కోర్సుల వరకు విద్యలో కృత్రిమ మేధస్సు వినియోగం విపరీతంగా పెరుగుతోందని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కెఎస్.జవహర్ రెడ్డి స్పష్టం చేశారు. అంతేగాక విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు తమ విద్యా వ్యవస్థలో అమలుపై ఆసక్తి చూపుతున్నారన్నారు. విద్యార్థులు తల్లిదండ్రులకు కృత్రిమ మేధస్సు గురించి అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఉందని సిఎస్ డా.జవహర్ రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి శ్యామల రావు మాట్లాడతూ కృత్రిమ మేధస్సుపై అన్ని విశ్వవిద్యాలయాల్లోను ప్రత్యేకంగా సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ కేంద్రాన్ని మరియు టెక్నికల్ ల్యాబ్, పరిశోధనకు సంబంధించి విఆర్/ఎఆర్ ల్యాబ్‌ను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అంతేగాక ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్సులో విశ్వవిద్యాలయాల్లో గ్లోబల్ స్టాండర్సుతో కూడిన శిక్షణను అందించే ప్రయత్నం చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ఉన్నత విద్యామండలి అధ్యక్షులు హేమచంద్రా రెడ్డి మాట్లాడుతూ ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్సు కోర్సును ఇప్పటికే విశ్వవిద్యాల యాల్లో ప్రవేశపెట్టామని దీనిపై విద్యార్థుల్లో మరింత కెపాటిసిటీ బల్డింగ్‌కు చర్యలు తీసుకుంటున్నట్టు చెప్పారు. ఈవిధానంతో రీసెర్చ్ మెథడాలజీని మెరుగుపర్చేందుకు, క్లాస్ రూమ్ మేనేజిమెంట్‌కు, పెర్సనలైజ్డ్ లెర్నింగ్ ఎక్స్‌ఫీరియెన్సెస్‌కు కృషి చేస్తున్నట్టు తెలిపారు.రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి ప్రవీణ్ ప్రకాశ్ ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్సు అంశంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేస్తూ గ్లోబల్ ప్రాముఖ్యత గలిగిన ఉపాధ్యాయులతో ప్రతి ఫాఠ్యాంశానికి సంబంధించి ప్రీ రికాడర్డ్ వీడియో రూపొందించి విద్యార్థులకు విద్యాబోధన చేసేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.ఇంకా ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్సు ద్వారా విద్యా బోధనకు సంబంధించి వివిధ అంశాలపై ఆయన మట్లాడారు. ఈసమావేశంలో రాష్ట్ర స్కూల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కమిషనర్ పి.భాస్కర్,పాఠశాల విద్యాశాఖ కమిషనర్ సురేష్ కుమార్, ఇంటర్మీడియెట్ బోర్డు కమీషనర్ సౌరవ్ గౌర్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## కంచర్ల ఫౌండేషన్ తరుపున ఆక్సిజన్ కాన్సన్‌ట్రేటర్ అందజేత



కుప్పం, ఆగస్టు 7, మనం న్యూస్ : కుప్పంమండలం, మంకల దొడ్డి పంచాయతి సంబంధించి, పెద్దగోపనపల్లి గ్రామంకు చెందిన పెరుమాళ్ భార్య సరోజమ్మ గత 7 సంవత్సరాలుగా ఆస్థమాతో, అనారోగ్యంతో తీవ్ర ఇబ్బందికి గురిఅవుతూ వున్నారు. ఈవిషయం చంద్రబాబు నాయుడు దృష్టికి ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ దృష్టికి రావడంతో.. సోమవారం పార్టీ కార్యాలయంలో... కంచర్ల ఫౌండేషన్ ద్వారా 75వేల రూపాయలు విలువచేసే ఆక్సిజన్ కాన్సన్టేటర్ ను, బాధిత కుటుంబంముకు అందించడ మైనది వారి కుటుంబ సభ్యులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ కు ధన్యవాదాలు తెలిపారు.

## పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధి టీడిపితోనే సాధ్యం

- మాజీ ఎమ్మెల్సీ శ్రీనివాసులు



రామకుప్పం, ఆగస్టు 7, మనం న్యూస్ : రామకుప్పం మండలంలో నారాయణపురం తాండా పెద్దూరు వీర్నమల గుట్టురుతాండా చిక్కపల్లి తాండా పంచాయితిల్లో సోమవారం సూపర్ సిక్స్ సైకిల్ యాత్ర జరిగింది 3 సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ జి. శ్రీవాసులు మాట్లాడతూ మాజీ సీఎంలు ఎన్టీ. ఆర్,చంద్రబాబుల ఆధ్వర్యంలో టీడీపీ పాలనలోనే అట్టడు వర్గాలు సంక్షేమ బాటలో పయనించాయన్నారు అట్టడిగిన ఎస్టీ,ఎస్సీ,బీసీ లు ఉంటునా గ్రామాల్లో వసతులు మెరుగు పడక ప్రజలు అవస్థలు పడి బతుకుతున్నారన్నారు టి.డి.పి ప్రభుత్వం వచ్చాక గ్రామాలలో అభివృద్ధి భాగంగా గ్రామాలకు తారు రోడ్లు, గ్రామాల్లో సీసీ రోడ్లు, రక్షిత మంచినీటి పథకాలు, పాటశాల భవనాలు నిర్మించారన్నారు పక్కా ఇళ్ల నిర్మాణం, పేదలకు బియ్యం పంపిణీ ని ప్రారంభించింది టి. డి. పి ప్రభుత్వమే అన్నారు. వైసీపీ ప్రభుత్వం అవినీతి, అక్రమాలకు ప్రాధాన్యత ఇస్తూ గ్రామాల్లో అభివృద్ధి ను పక్కన బెట్టింది. వైసీపీ పాలనలో అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులకు గురౌతున్నారన్నారు గ్రామ సీమలు మళ్లీ అభివృద్ధి, సంక్షేమ పతంలో పయనించాలంటే మళ్ళీ టీడీపీ ప్రభుత్వం రావాలని ప్రజలు కోరుతున్నారన్నారు కుప్పం లో కాబోయే సీ ఎం చంద్రబాబుని లక్ష ఓట్లు మేజార్టీ తో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో మాజీ సి. ఎం పి. ఏమనోహర్ మండల పార్టీ అధ్యక్షుడు ఏ. ఆనందరెడ్డి మాజీ అధ్యక్ష డు సి. ఆంజనేయరెడ్డి రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షాడు మునస్వామి యువత అధ్యక్షుడు విశ్వనాథ్ రఫీ నరసింహులు మనోహర్ ఆదిల్ విజయ్ భూత్ కమిటీ క్లస్టర్ ఇంచార్జీలు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ తరపున ప్రపంచ తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం



కుప్పం, ఆగస్టు 7, మనం న్యూస్: ప్రపంచ తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా లయన్స్ క్లబ్ వారు పి.ఈ.ఎస్ ఆసుపత్రి వారి సౌజన్యంతో గుడిపల్లి లోని రాళ్ల గంగమాంబ ఆలయం వద్ద అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పుట్టిన బిడ్డలకు తల్లి పాలు ఎంత అవసరమో, పుట్టిన పిల్లలకు తల్లిపాలు పట్టడం వలన కలుగు లాభాలు గురించి వివరిస్తూ పి.ఈ.ఎస్ ఆసుపత్రి విద్యార్థులు నాటికను ప్రదర్శించి కార్యక్రమానికి వచ్చిన మహిళలకు అవగాహన కల్పించారు. అదేవిధంగా పి.ఈ.ఎస్.ఆసుపత్రి సిబ్బంది అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. హరిచంద్ర మాట్లాడుతూ మూఢనమ్మకాలతో తల్లి బిడ్డలకు పాలు ఇవ్వకపోవడం వలన కలుగు నష్టాలను వివరిస్తూ అదే విధంగా తల్లిపాలు యొక్క ఆవశ్యకతను వివరిస్తూ ప్రతి ఒక్కరు ప్రసవం అయిన అరగంట నుండే పిల్లలకు తల్లిపాలు అందించాలని ఈ ప్రక్రియ ఆరు నెలలు తగ్గకుండా ప్రతి ఒక్క తల్లి జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచించారు. ఈ కార్యక్రమంలో ఇంట ర్నేషనల్ లయన్స్ క్లబ్ గంగాధర్ , లయన్స్ క్లబ్ జోనల్ చైర్ పర్సన్ డా. ఎ . మహేష్ , కోశాధికారి పీజీ సెల్వం, క్లబ్ డైరెక్టర్లు శివకుమార్, లెనిన్, సుబ్రహ్మణ్యం, మతిన్, వెలుగు సంఘం సిసి వెంకటా చలపతి, సంఘ మిత్ర రత్నశీల, వెలుగు సంఘాల మహిళలు పాల్గొన్నారు.

## చేనేత వస్త్రాలను ధరించండి

- జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా ర్యాలీ ప్రదర్శన



పీలేరు, ఆగస్టు 7, మనం న్యూస్ : అన్నమయ్య జిల్లా పీలేరు మండల కేంద్రంలో జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా జాతీయ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేసి ప్లకార్డులు పట్టుకొని పీలేరు తహసిల్దార్ కార్యాలయం నుండి నాలుగు రోడ్ల కూడలి వరకు ర్యాలీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జాతీయ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు సుంకర చిన్న రెడ్డి బాబు , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిబ్బాల వెంకటరమణ, రాష్ట్ర అధికార ప్రతినిధి పోలిశెట్టి సురేంద్ర ఈ సందర్భంగా మాట్లా డుతూ దేశంలో అతిపెద్ద రెండో రంగమైన చేనేత రంగం కు జీఎస్టీ మినహాయింపు 100 యూనిట్ల వరకు ఉచిత కరెంటు ప్రకటించాలని మగ్గాలు కే పరిమితంగా కాకుండా కూలీలను కూడా ప్రభుత్వం ఆదుకోవాలని చేనేత వస్త్రాలను ధరించి విదేశీ వస్త్రాలను బహిష్కరిం చాలని చేనేత రంగాన్ని ఆదరించాలని ఆయన అన్నారు. రాష్ట్ర కోశాధి కారి సిబ్బాల రమేష్ అన్నమయ్య జిల్లా యువజన విభాగం ప్రధాన కార్యదర్శి సిబ్బాల కళ్యాణ్ చక్రవర్తి జోకా నాగరాజు దోండ్ల ఈశ్వర య్య మడక మదన్మోహన్ ఉయ్యాల నాగరాజా నార్నవ రం లక్ష్మిదేవి పోలిశెట్టి రత్నమ్మ పోలిశెట్టి. సురేంద్ర పోలిశెట్టి చంద్రయ్య వంట నాగరాజా ముద్దుశెట్టి సతీష్ సిబ్బాల నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# ఘనంగా పొన్న మండల లక్ష్మణ స్వామి వర్మ జయంతి వేడుకలు

- పేదలకు అన్నదానం నిర్వహించిన వన్ని రెడ్డి
- జాగృతి సంక్షేమ సంఘం ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్సీ సిపాయి సుబ్రమణ్యం

శ్రీకాళహస్తి, ఆగస్టు 7, మనం న్యూస్ : వన్నె కుల క్షత్రియుల జాతిపిత పొన్న మండల లక్ష్మణస్వామి వర్మ గారి 154 వ జయంతి వేడుకలను వన్నె రెడ్డి జాగృతి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో స్థానిక పెళ్లి మండపం వద్ద సోమవారం ఘనంగా నిర్వహించారు ముందుగా చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు అనంతరం సుమారు 500 మంది పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ వన్నె కుల క్షత్రియుల ఆరాధ్య దైవం పొన్న మండల లక్ష్మణస్వామి వర్మ అని సమాజంలో అన్ని రంగాలలో వెలుక బడి ఉండి అన్ని విధాల నిర్లక్ష్యానికి గురవుతూ తక్కువ చూపు చూప బడుతూ అని గుర్తించి చరిత్ర శోధించి బ్రిటీష్ వారికి చరిత్ర వివరించి 13 జూన్ 1929న 271 జీవో ద్వారా అప్పటి ఉమ్మడి మద్రాస్ ప్రాంతంలో తెలుగు మాట్లాడే ప్రాంతంలో వారిని అగ్నికుల క్షత్రియులు గాను



తమిళం మాట్లాడే తమిళ ప్రాంతాల వారిని వన్నె కుల క్షత్రియులు గా మాత్రమే పిలవాలని మరే ఇతర పేరుతో పిలవకూడదని జీవో పాస్ చేసి జాతిపితగా కీర్తిఘటించాలన్నారు నేటి యువత అటువంటి మహనీయులను ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలన్నారు వన్నెకుల క్షత్రియులంతా ఐక్యమత్యంతో ముందుకు వెళితే విజయం మనదేన న్నారు ఈ కార్యక్రమం నిర్వహించిన వన్ని రెడ్డి జాగృతి సంక్షేమ సంఘం సభ్యులను అభినందించారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ మార్కెట్




కమిటీ చైర్మన్ జ్ఞానాంబ వారి మధు రెడ్డి రత్నం రెడ్డి బుజ్జి రెడ్డి పెరుమాళ్ రెడ్డి మప్పేటి సుబ్రహ్మణ్య రెడ్డి చింతకాయల సుధాకర్ రెడ్డి మల్లెంబాకం మునికృష్ణారెడ్డి హేమంత్ కుమార్ రెడ్డి చంద్రారెడ్డి జగదీశ్ రెడ్డి పుదుల శ్రీనివాస్ రెడ్డి శివారెడ్డి బలరామిరెడ్డి మధు చింతకాయల మునికుమార్ అశోక్ కుమార్ చిరంజీవి తదితర యువత భారీ స్థాయిలో పాల్గొన్నారు.

# విద్యార్థులకు కంప్యూటరుపై అవగాహనే లక్ష్యం



శ్రీకాళహస్తి, ఆగస్ట్ 7, మనం న్యూస్: విద్యార్థులకు కంప్యూటరుపై అవగాహన ఉండాలన్న లక్ష్యంతోనే కంప్యూటర్ లిటరసీ ప్రోగ్రాముల నిర్వహిస్తున్నామని ఎలక్ట్రోస్టీల్ కమ్యూనిటీ మొబిలైజేషన్ అధికారి సురేష్ తెలిపారు. ఎలక్ట్రోస్టీల్ సీఎస్ఆర్ నిధులతో శ్రీకాళహస్తి రూరల్ తొండమనాడులోని జిల్లా పరిషత్ హై స్కూల్ లో 6 నుంచి 9వ తరగతి వరకు చదువుతున్న 257 మంది విద్యార్థులకు జూన్ 2022 నుంచి ఏప్రిల్ 2023 వరకు కంప్యూటర్ లిటరసీ ప్రోగ్రాములు నిర్వహించింది. ఈ కంప్యూటర్ లిటరసీ ప్రోగ్రామ్ ముగింపు సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యార్థులు ప్రాక్టీసుకు ఉపయోగపడే విధంగా పాఠశాలలో కంప్యూటర్ మౌలిక సౌకర్యాలను కూడా ఏర్పాటు చేశామన్నారు. 257 మంది విద్యార్థుల్లో కంప్యూటర్ విద్యలో అసాధారణ ప్రతిభ కనబర్చిన 14 మంది విద్యార్థులకు బహుమతులు అందజేశామన్నారు. ఈ విద్యార్థులందరికీ కోర్స్ మెటీరియల్‌ను కూడా ఇచ్చామన్నారు. ఈ ఏడాది కంప్యూటర్ లిటరసీ ప్రోగ్రాం రాచగున్నేరి గ్రామం జెడ్పీ హైస్కూల్ లో 6 నుంచి 9వ తరగతి వరకు చదువుతున్న 110 మంది విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. రాజీవ్ ప్రకాష్, సీనియర్ వైస్ ప్రెసిడెంట్- ఆపరేషన్స్ మాట్లాడుతూ గ్రామీణ విద్యార్థులకు సాధికారత కల్పించేందుకు ఈ సీఎస్ఆర్ నిధులు వెచ్చిస్తున్నామని తెలిపారు. దొరైరాజ్, సీనియర్ జనరల్ మేనేజర్-ఐఆర్ మాట్లాడుతూ డిజిటల్ ప్రపంచంలోకి విజయ వంతంగా ప్రయాణించే వీలు కలిగించడానికిగాను వారికి కంప్యూటర్ శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. ప్రాథమిక కంప్యూర్ నిర్వహణ, ఎంఎస్ వర్డ్, ఎంఎస్ ఎక్సెల్, ఎంఎస్ ఆఫీస్ సాఫ్ట్ వేర్, ఇంటర్నెట్, మెయిల్, సోషల్ మీడియా ప్లాట్‌ఫాం ఉపయోగించడం తదితర వాటితో సహా ఆచరణాత్మకమైన శిక్షణ గ్రామీణ ప్రాంతాల్లోని యువతకు అందిం చడమే ఈ కార్యక్రమం లక్ష్యం అన్నారు.

## ప్రభుత్వ కార్యక్రమాలు సమృద్ధిగా నిర్వహించడంలో అధికారులు విఫలం

తొట్టంబేడు, ఆగస్టు 7, మనం న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నవరత్నాలలో భాగంగా పలు సంక్షేమ పథకాలు,పలు కార్యక్రమాలు ప్రతి రోజు జరుగుతున్నాయి. ఈ కార్యక్రమాలు సమృద్ధిగా మండలంలో నిర్వహించడం లేదన్న ఆరోపణలు బలంగా ఉన్నాయి.ప్రజలకు అండగా ఉండి ఈ సంక్షేమ పథకాలు ప్రజలకు అమలు చేయాల్సి ఉండగా నిమ్మకు నీరు ఎత్తినట్లు వ్యవహరించడంతో పలు సందేహాలకు తావిస్తున్నది.మండల స్థాయి అధికారులు కేవలం మండల ఆఫీసులకు మాత్రమే పరిమితవుతున్నారన్న ఆరోపణలు బలంగా వినబడుతున్నా యి. సచివాలయాల సందర్శించడంలో, పలు సమస్యలను నివృత్తి చేయ డంలో వెనకబడుతున్నారు. మండల కార్యాలయానికి వచ్చేమా, సంతకా ల పెట్టేమా అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు.మండలంలో పలు పంచా యతీలు చెత్త దిబ్బలతో స్వాగతం పలుకుతున్నాయి. ఏ ఒక్క మండల స్థాయి అధికారులు కానీ, పంచాయతీ కార్యదర్శులు కానీ పట్టించుకోవడం లేదు.అప్పుడప్పుడు కురిచే చెదురుమదురు వర్షాలకు ఈగలు,దోమలు విజృంభిస్తూన్నందున గ్రామాలలోనీ ప్రజలు అనారోగ్య పాలవుతున్నారు. పంచాయతీ అధికారులు గ్రామాల పర్యవేక్షణలో,యాప్స్ నిర్వహణలో సక్రమంగా నిర్వర్తించడం లేదు.ప్రజా ప్రతినిధులు గడపగడపకు తిరిగి ప్రజల సమస్యలు తెలుసుకుని అధికారులకు తెలియపరుస్తుంటే ఆ సమస్యలను నివృత్తి చేయడంలో వెనకబడుతున్నారు.ఇకనైనా స్థానిక ప్రజా ప్రతినిధులు,ఉన్నత స్థాయి అధికారులు ప్రజల సమస్యలను పట్టించుకోని ఈ మండలాధికారులపై తగు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## అధికారులు అన్ని పార్టీల బ్యానర్లకు ఒకే నియమం పాటించాలి

- బొజ్జల సుధీర్ రెడ్డి

శ్రీకాళహస్తి, ఆగస్టు 7, మనం న్యూస్ : శ్రీకాళహస్తి పట్టణంలో తెలుగుదేశం పార్టీ బ్యానర్లను తొలగించడం వైసీపీ బ్యానర్లను ఉంచడం పై టీడీపీ నేతలు ఆగ్రహం చెందారు. శ్రీకాళహస్తి తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జల సుధీర్ రెడ్డి సోమవారం టీడీపీ నేతలతో కలసి చలో మున్సిపాలిటీ చేపట్టి మున్సిపల్ అధికారులకు మెమోరాండం ఇచ్చారు,ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ శ్రీకాళహస్తి పట్టణం లో వైసీపీ బ్యానర్లు తొలగిస్తే టీడీపీ బ్యానర్లు తొలగించండి లేకుంటే అందరికి ఒకే న్యాయం పాటించండి అంతే కానీ ఎవరో చెప్పారని అత్యుత్సాహం ప్రదర్శిస్తే ఊరుకునేది లేదన్నారు.వివక్ష చూపితే అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోడానికి వెనుకడానని రాబోయేది తెలుగుదేశం ప్రభుత్వం అని చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇలానే ప్రవర్తిస్తే భారీ



ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో టీడీపీ నేతలు విజయకుమార్, మునిరజానాయుడు, కాసరం రమేష్, గాలిమురళీనాయుడు, షాకీర్ అలీ, ఢిల్లీ తదితరులు పాల్గొన్నారు.

## కులధ్రువ పత్రాలు త్వరగా మంజూరు చేయండి : రెవిన్యూ అధికారికి వినతి

కుప్పం, ఆగస్టు 7, మనం న్యూస్ : కుప్పం మునిసిపల్ పరిదిలో ఉన్న మురుగన్ మహాల్ ప్రక్కన ఉన్న యానాది కులస్తులు (పాములు పట్టేవారు) గిరిజనులు సచివాలయం చుట్టు కుల సర్టిఫికేట్ కోసం రోజు చుట్టిన ప్రయోజనం లేదు అని గిరిజన నాయకులకు యానాదిలు సమాచారం ఇచ్చారు అందుకు కుప్పం రెవిన్యూ అధికారిని కలిసి జిల్లా గిరిజన అధ్యక్షుడురవినాయక్, క్రిష్ణప్ప పలు సమస్యల పైన అర్జీ ఇవ్వడం జరిగింది గిరిజనులకు ఉన్న సమస్యలను వివరించారు, రెవిన్యూ అధికారి మేడమ్ సానుకులంగా స్పందించి వెంటనే విఆర్ ఓ గారితో సర్వే చెయించి గిరిజనులకు సర్టిఫికేట్ ఇపిస్తాను అనీ చెప్పడం జరిగింది ఎప్పుడు కట్టిన గిరిజనుల ఇండ్లపై కప్పులు రాలిపోతున్నాయి ఎప్పుడు పడిపోతాయో అనీ బిక్కు భిక్కున నిద్రిస్తున్న పరిస్థితి అందుకు గిరిజన ఇండ్లకు రిపేర్లకు హౌసింగ్ అధికార్లతో కలిసి వారికి ఉన్న సమస్యలను వివరించారు వారు కూడా స్పందించి పై ఆధికార్ల ద్రుష్టికి తీసుకోనిపోయి గిరిజన సమస్యల తీరుస్తాం అనీ హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గిరిజన జిల్లా నాయకుడు రవినాయక్, క్రిష్ణప్ప, రాజేంద్ర ,నారాయణ తదితరులు పాల్గోన్నారు.



## పుంగనూరు ప్రజల కోసం మరో ఆణిముత్యం



సోమల, ఆగష్టు 7, మనం న్యూస్ : పుంగనూరు లోని పుంగమ్మ చెరువు కట్టపై నూతన హంగులతో వాకింగ్ ట్రాక్ ఏర్పాటు జరుగుతోంది.ముమ్మరంగా జరుగుతున్న పనులు కమిషనర్ నరసింహ ప్రసాద్ రెడ్డి చైర్మన్ అలీం భాషలు సోమవారం పర్యవేక్షించారు. రాష్ట్ర మంత్రి వర్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మరియు రాజంపేట పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి ఆదేశాల మేరకు పుంగనూరు ప్రజల సౌకర్యం అధునాతన హంగులతో కోట్లాది రూపాయల నిధులతో పుంగమ్మ చెరువు కట్ట వద్ద ఏర్పాటు చేస్తున్నారు. కాంట్రాక్టర్ తొందరగా పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని అధికారులు సూచించారు.ఈ పనులను జిల్లా వక్స్ బోర్డ్ చైర్మన్ ఎండి రహంతుల్లా కాంట్రాక్టర్ చెంగరెడ్డి, వక్స్ బోర్డు డైరెక్టర్ ఖాన్ సాబ్ మరియు అధికారులు పర్యవేక్షించారు.

## రాష్ట్ర విద్య సంక్షేమ చైర్మన్‌ను కలిసిన కళ్యాణ్ ఫౌండేషన్ సొసైటీ అధినేత



కుప్పం, ఆగస్టు 7, మనం న్యూస్ : కుప్పం మునిసిపాలిటీకి సంబంధించిఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్య-సంక్షేమ, మౌలిక వసతుల అభివృద్ధి సంస్థ(ఏపీఈ డబ్ల్యుఐడిసి) చైర్మన్ నాగార్జున యాదవ్ ను కుప్పం ఆర్ బి గెస్ట్ హౌస్ లో మర్యాద పూర్వకంగా కలిసిన కళ్యాణ్ ఫౌండేషన్ సొసైటీ అధినేత డా.ఎం.పవన్ కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## మిషన్ ఇంద్రదనసు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోండి

- డాక్టర్ అల్తాఫ్ హుస్సేన్



రామకుప్పం, ఆగస్టు 7, మనం న్యూస్ : రామకుప్పం. మండలం విజలాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఇంద్ర. దనస్సు కార్యక్రమం ద్వారా టీకాలు వేసుకొని చిన్న పిల్లలకు వేసుకోవచ్చని సోమవారం డాక్టర్ అల్తాఫ్ హుస్సేన్ తెలిపారు ఇంద్రధనసు కార్యక్రమం ద్వారా అప్పుడే పుట్టిన పిల్లలు నుండి 5 వరకు ఉన్న పిల్లలకు టీ కాలు వేసుకోని పిల్లలకు తల్లులు వేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమం లోజిల్లా నోడల్ అధికారి డాక్టర్ సందీప్ పర్యేక్షిస్తారన్నారు నోడల్ అధికారి డాక్టర్ సందీప్ మాట్లాడతూ మిషన్ ఇంద్రధనసు కార్యక్రమంలో టీకాలు వేసుకోని చిన్న పిల్లలు వేసుకోవాలని వివరించారు ఈ కార్యక్రంలో డాక్టర్ సాదియా వైద్యాసిబ్బంది శైలజ ఆషావర్కర్లు పాల్గొన్నారు.

## రాష్ట్ర విద్యా సంక్షేమ మౌలిక వసరులు కార్పొరేషన్ చైర్మన్‌కు స్వాగతం పలికిన మునిసిపల్ ఛైర్మన్



కుప్పం, ఆగస్టు 7, మనం న్యూస్ : కుప్పం మున్సిపాలిటీకి విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యా సంక్షేమ మౌలిక వసరుల కార్పొరేషన్ చైర్మన్ నాగార్జున యాదవ్ కి స్వాగతం పలికిన కుప్పం మున్సిపల్ చైర్మన్ డా.సుధీర్ నాగార్జున యాదవ్ నాడు నేడు పనులలో భాగంగాకుప్పం బాయ్స్ హై స్కూల్స్ మరియు హాస్టల్ ను పరిశీలించడం జరిగింది. నాడు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేసిన అభివృద్ధి పనులు మరియు నేడు చంద్రబాబు నాయుడు చేసిన అభివృద్ధి పనులు పరిశీలించడం జరిగింది చంద్రబాబు నాయుడు అభివృద్ధి పనులలో అన్ని విధాలుగా వెనుకబడిపోయారు, దీనికి నిదర్శనం జగనన్న ప్రవేశ పెట్టిన నాడు నేడు ద్వారా అభివృద్ధి పనులు జగనన్న ప్రభుత్వం గొప్పగా చేసిన పనులే నిదర్శనం, కార్యక్ర మంలో కుప్పం ఎంపీపీ , శాంతిపురం ఎంపీపీ , శాంతిపురం జడ్పిటిసి, నాడు నేడు ఏఈ, కుప్పం మండల ఎంఈఓ, ఉపాధ్యాయుల బృందం సోషల్ మీడియా మిత్రులు పాల్గొన్నారు.

## ఆలయంలో సర్ప దోష నివారణ పూజలు

బంగారుపాలెం, ఆగస్టు 7, మనం న్యూస్: శ్రీ స్వయంగా వెలిసిన మొగలిరేశ్వర స్వామి ఆలయంలో సోమవారం 7.30.. నుండి 9 గంటల వరకు ముగిలేశ్వర స్వామి ఆలయంలో సర్ప దోష నివారణ పూజలు ధర్మకర్త ఎం.బి విజయ్ కుమార్. కార్య నిర్మాధికారి మునిరాజు తెలిపారు. గంగాధరం గురుకుల. దండు పాన్ని గురువులు. అష్టేశ్వర్ గురుకులు. సోమేశ్వర గురుకులు. ఆలయాన్ని శుభ్రపరచి ఆలయానికి తరలివచ్చిన భక్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి బంగారుపాలి మండలంలోని మొగిలి. మొగిలి వారి పల్లి. బంగారు పాల్యం. కీర మంద. కేజీ సత్రం. గుండ్ల కట్ట మించి. జిల్లాలోని చిత్తూరు. పలమనేరు. వీకోట. బైరెడ్డిపల్లి. శాంతిపురం. కుప్పం. తదితర మండలాలు ఉండే కాక జిల్లాలోని తిరుపతి. అన్నమయ్య జిల్లా. రాష్ట్రం గాని రాష్ట్రంలో తమిళనాడు. కర్ణాటక.రాష్ట్రాల నుండి మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని సర్ప దోష నివారణ పూజలతో పాటు ప్రత్యేక పూజలు అభిషేకంచారు. ఆలయానికి తరలివచ్చిన భక్తులకు ఆలయ సిబ్బంది మధు. కుమార్. పసుపు కుంకుమ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు భక్తులు పాల్గొన్నారు.

# రుక్సానా హత్య కేసులో మరో నలుగురు అరెస్ట్

- అరెస్ట్ అయిన వారిలో మృతురాలి భర్త
- 15 మందిపై ఎఫ్ఐఆర్ నమోదు..
- కేసు దర్యాప్తులో విస్తు గొలిపే వాస్తవాలు
- పరారీలో ఖదీర్ అహమ్మద్ రెండవ భార్య
- వివరాలు వెల్లడించిన డి.ఎస్.పి కేశప్ప, సిఐ మురళీకృష్ణ



మదనపల్లి క్రైమ్, ఆగష్టు 7, మనం న్యూస్ : అన్నమయ్య జిల్లా మదనపల్లిలో తీవ్ర సంచలనం సృష్టించిన ప్రైవేటు జూనియర్ కళాశాల మహిళా అధ్యాపకురాలు రుక్సానా హత్య కేసు మలుపు తిరుగుతోంది. హత్య జరిగిన మరుసటి రోజు ముగ్గురిని అరెస్ట్ చేసిన పోలీసులు ఆ తరువాత 15 మందిపై కేసు నమోదు చేశారు. సోమవారం మరో నలుగురిని అరెస్ట్ చేసిన పోలీసులు మొత్తం ఏడు మందిని అరెస్టు చేశారు. సోమవారం జరిగిన మీడియా సమావేశంలో డిఎస్పీ కేశప్ప, సీఐ మురళి కృష్ణలు నలుగురిని అరెస్ట్ చూపారు. ఇందుకు సంబంధించి వివరాలు... మదనపల్లి సంఘం ఫంక్షన్ హాలు సమీపంలోని ప్రశాంత్ నగర్ లో ఈ నెల 3వ తేది సాయంత్రం స్థానిక వైయస్సార్ కాలనీకి చెందిన ఖదీర్ అహ్మద్ భార్య రుక్సానా (30) (లెక్చరర్) దారుణ హత్యకు గురైన విషయం పాఠకులకు తెలిసిందే. రుక్సానాను ప్రత్యర్థులు పథకం ప్రకారం వెంటాడి అడ్డగించి కళ్ళల్లో కారం చల్లి పట్టపగలే అతి కిరాతకంగా నరికి చంపారు. తీవ్ర సంచలనం రేకెత్తించిన ఈ కేసును జిల్లా ఎస్పీ గంగాధరరావు నేరుగా మదనపల్లికి చేరుకుని దగ్గరుండి కేసును ఛేదించేందుకు ప్రత్యేక బృందాలను రంగంలోకి దింపారు. ఈ కేసును సవాలుగా తీసుకున్న టూ టౌన్ పోలీసులు డిఎస్పీ కేశప్ప నేత్రుత్వంలో హత్య జరిగిన గంటల వ్యవధిలోని ముగ్గురు నిందితులను అరెస్ట్ చేశారు. అరెస్ట్ అయిన వారు ఇచ్చిన సమాచారంతో సీఐ మురళీకృష్ణ మరో పదిహేను మందిపై కేసు నమోదు చేశారు. ఎఫ్ఐఆర్ లో ఉన్న పేర్ల ప్రకారం షేక్ ప్యారేజాన్, షేక్ సులేమాన్, షేక్ దాదా పీర్, షేక్ ఆయాజ్, ఫారూఖ్ అలీ, ఇస్మాయిల్, జాఫర్, గౌస్ పీర్, అహమ్మద్, మౌలా, దావూద్, ఇర్షాద్ బేగం ఫ్యామిలీ లో మరికొందరు ఉన్నారు. ఇందులో ఇప్పటికే సులేమాన్, ప్యారేజాన్, అహమ్మద్ లను అరెస్ట్ చేసిన పోలీసులు రుక్సానా భర్త ఖదీర్ అహ్మద్ పాత్ర కీలకం కావడంతో అతన్ని అరెస్ట్ చేశారు. బెంగళూరు బస్టాండ్ లో ఉంటున్న ఆయాజ్ అహ్మద్, వీరి వీధికి చెందిన దాదా పీర్, శేష మహల్ ఏరియాలో ఉంటున్న జాఫర్ భాషా లను సోమవారం అరెస్టు చేశారు. కాగా పరారీలో వున్న ఖదీర్ అహ్మద్ రెండవ భార్య ఆయేషా ను కూడా త్వరలోనే అరెస్టు చేస్తామని తెలిపారు. ఇందులో ఎవరి హస్తం ఉన్నా ఉపేక్షించేది లేదని అందరినీ అరెస్టు చేసి రిమాండ్ కు తరలిస్తామని డిఎస్పీ, సిఐ లు స్పష్టం చేశారు.

## వినాయక స్వామి వారి సన్నిధిలో ఆంధ్రప్రదేశ్ చీఫ్ విప్ శ్రీకాంత్ రెడ్డి



కాణిపాకం, ఆగస్టు 7, మనం న్యూస్: శ్రీ స్వామివారిని దర్శించుకున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ మరియు రాయచోటి శాసనసభ్యులు శ్రీకాంత్ రెడ్డి , కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకున్నారు. వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేసిన దేవస్థానం ఈ.వో వెంకటేశు, ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈఓ కృష్ణా రెడ్డి, సూపరింటెంట్ రంగస్వామి, టెంపుల్ ఇన్స్పెక్టర్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

## కేజీ సత్రం మంచినీటి కుంట చెరువును తనిఖీ చేసిన ఎంపీడీవో

- మనం పేపర్‌లో వచ్చిన వార్తకు స్పందన



మనం ఎఫెక్ట్

బంగారుపాలెం, ఆగష్టు 7, మనం న్యూస్ : బంగారుపాలి మండలంలోని కేజీ సత్రం. (చికురుపల్లి) గ్రామ పంచాయతీలో గత రెండు రోజులుగా మంచినీటి కుంట చెరువు అక్రమంగా కొంతమంది వ్యక్తులు చెరు వుల మట్టి తీస్తుండగా ఈ విషయంపై అదే గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు ఫోన్ ద్వారా మీడియాకు తెలపడంతో తక్షణమే వెళ్లి అక్కడ మట్టి అక్రమంగా తొలగిస్తున్న వాహనాలు ఫోటో తీసి మనం పేపర్ల వేగా తక్షణమే బంగారు పాలెం ఎంపీడీవో మధుసూదన్ రెడ్డి. స్థానిక పంచాయతీ కార్య దర్శి. చిత్తూరు ఇరిగేషన్ అధికారులు. పలువురు అయ్యగారు సిబ్బంది తనిఖీలు చేయగా అక్కడ మట్టి తీసుకు వెళ్తున్న వాహనా లను నిలిపివేసినట్లు తెలిపారు. ఇక్కడ ఎవరైనా పర్మిషన్ లేకుండా మట్టి తోలితే వారి పైన కఠినమైన చర్య తీసుకుంటా మని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు పాల్గొన్నారు.

## ప్రజా యుద్ధ నౌక గద్దర్‌కి ఘన నివాళులు

మదనపల్లి, ఆగష్టు 7, మనం న్యూస్: నిన్నటి రోజున హైదరాబాదులో అమరుడైన గద్దర్ గారికి బహుజన్ సమాజ్ పార్టీ మదనపల్లి కార్యాలయంలో ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా బిఎస్పీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బందెల గౌతమ్ కుమార్ మాట్లాడుతూ గద్దర్ గారు తన పాటతో కోట్ల మందిని ఉద్యమాల వైపు నడిపించి అనేక పోరాటాల్లో తన పాటనే ఆయుధంగా మార్చి కోట్ల మంది హృదయాల్లో నిలిచిపోయాడని తెలియజేశారు. గద్దర్ గారి పాట ఒక్కసారి విన్నవారు ఎవరైనా సరే ఉద్యమ స్ఫూర్తి నిండి ఉద్యమించే విధంగా ఉండేదని గద్దర్ గారి శరీరంలో బుల్లెట్ తూటా ఉన్నప్పటికీ ఆయన మాటలో గాని పాటలో గాని గొంతులో గానీ ఎక్కడ కూడా వొణుకు తొనుకు లేకుండా గర్జించాడని ఉద్యమాల కోసం బహుజన వర్గాల భవిష్యత్తు కోసం ఆయన ప్రయాణం కొనసాగిందని ఈ సందర్భంగా గద్దర్ గారి పాట ఆయన గొంతు ఇక వినలేకపోవడం చాలా బాధాకరంగా ఉందని తెలియజేశారు మదనపల్లి తో కూడా ఆయనకు ప్రత్యేకమైనటువంటి అనుబంధం వున్నది చాలా సార్లు మదనపల్లి పట్టణానికి కూడా విచ్చేసిన విషయాన్ని గుర్తు చేసుకున్నారు.గద్దర్ ఇక లేరు అనే విషయాన్ని జీర్ణించుకోవడం చాలా ఇబ్బందికరంగా ఉందని అలాంటి గొంతు పాట ఇక భవిష్యత్తులో ఎవరికి సాధ్యం కాదు అని తెలియజేశారు. తన కుటుంబానికి బీఎస్పీ మదనపల్లి తరపున ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తున్నామని. రాబోయే 10 దినాలలో మదనపల్లి పట్టణంలో ఉన్న అన్ని రాజకీయ పార్టీలు మరియు కుల సంఘాలతో ప్రజాసంఘాలతో కలిసి గద్దర్ సంతాప సభ ఏర్పాటు చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఎస్పి నాయకులు శ్యాం సుందర్ రమణ మహేష్ గంగాధర్ ప్రశాంత్ పెద్దోడు ఆనంద్ మాసువల్లి తదితరులు పాల్గొన్నారు.

## టీకాతో పిల్లల ఆరోగ్యానికి డోకా ఉండదు



చిన్నగొట్టిగల్లు, ఆగస్టు 7, మనం న్యూస్ : టీకాలతో పిల్లల ఆరోగ్యానికి ఎప్పుడూ డోకా ఉండదని చిన్నగొట్టిగల్లు ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ శశికళ అన్నారు.సోమవారం ఇంటెన్సిఫైడ్ మిషన్ ఇంద్రధనస్సు కార్యక్రమాన్ని డాక్టర్.శశికళ చిన్నగొట్టుగల్లు హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్ లో లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఐదు సంవత్సరాలలోపు పిల్లలందరికీ మరియు గర్భవతులకు అందవలసిన వ్యాధి నిరోధక టీకాలు అందించాలని సిబ్బందికి సూచన చేశారు. అదేవిధంగా మండలంలోని డ్రాప్ అవుట్స్ మరియు లెఫ్ట్ అవుట్స్ అందిపుచ్చుకొని ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం కోసం తమ వంతు సహాయ సహకారాలు అందించాలన్నారు.ఈ కార్యక్రమం ఆగస్టు ఏడవ తేదీ నుండి 12వ తేదీ వరకు, సెప్టెంబర్ 11వ తేదీ నుండి 16వ తేదీ వరకు మరియు అక్టోబర్ 9వ తేదీ నుండి 14వ తేదీ వరకు జరుగుతుందని తెలిపారు.పిల్లల్లో 12 రకాల వ్యాధులను నివారించడమే లక్ష్యమన్నారు. అదేవిధంగా తల్లిపాల వారోత్సవాల ముగింపు సందర్భంగా తల్లులు శిశువులకు పాలు ఇవ్వడం ద్వారా తల్లికి బిడ్డకు మధ్య బంధం బలపడుతుందన్నారు.శిశువులు శారీరకంగా మానసికంగా ఎదగడానికి తల్లిపాలు ఎంతో దోహదపడతాయని తెలియజేశారు. తల్లులు తల్లిపాల ఆవశ్యకతను గురించి పూర్తి అవగాహన కలిగి ఉండాలని కోరారు.ఈనెల 10వ తేదీన జరుగు జాతీయ నులిపురుగుల నిర్మూలనా దినం (నేషనల్ డి వార్మింగ్ డే) కార్యక్రమంలో ఒక సంవత్సరం నుండి 19 సంవత్సరాల పిల్లలకు మరియు కిశోర బాలికలకు ఉచితంగా నులిపురుగుల నిర్మూలన మాత్రలు ఆరోగ్య సిబ్బంది పంపిణీ చేస్తారని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ తేజస్విని సిహెచ్ఓశేష్కుమారి, ఎం పి హెచ్ ఈ ఓ అమర్నాథరెడ్డి, హెల్త్ ఎడ్యుకేటర్ రాజు, సూపర్వైజర్స్ సుబ్రహ్మణ్యం, వసంతకుమారి, ఏఎన్ఎం గిరిజ, ఆశా వర్కర్స్ లక్ష్మీదేవి, కమల పాల్గొన్నారు.

## స్పందన జరిగేది సమస్యల పరిష్కారం కోసం

- కమిషనర్ హరిత

తిరుపతి కార్పొరేషన్, ఆగస్టు 7, మనం న్యూస్ : స్పందన, డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమాలు జరిగేది ప్రజల నుండి వచ్చిన సమస్యలను పరిష్కరించడానికేనని అధికారులు గుర్తుంచుకొని ప్రజా సమస్యల పరిష్కారానికి సకాలంలో స్పందించాలని తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ హరిత అధికారులతో అన్నారు. డయల్ యువర్ కమిషనర్, స్పందన కార్యక్రమం సోమవారం తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ కి వినతిపత్రం ఇచ్చిన 33వ డివిజన్ ఇన్ చార్జ్ దూది శివ మాట్లాడుతూ తమ ప్రాంతంలో రెండు బోర్లు మరమ్మత్తులుకు వచ్చినాయని పిర్యాధు చేయగా, మునిసిపల్ సిబ్బంది మరమ్మత్తుల కోసం వాటిని తీసుకెళ్ళి ఇంత వరకు తిరిగి ఏర్పాటు చేయలేదని, అదేవిధంగా ఎస్.కె.ఫాస్ట్ ఫుడ్ ఎదురుగా తమ ప్రాంతంలోకి వచ్చే చోట కల్వర్ట్ కట్టకుండా ఫుట్ పాత్ నిర్మిస్తున్నారని, ఆ ప్రాంతంలో కల్వర్ట్ నిర్మించిన తరువాత ఫుట్ పాత్ నిర్మించాలని కోరడంతో, కమిషనర్ హరిత స్పందిస్తూ పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామన్నారు. అదేవిధంగా సోమవారం వచ్చిన పిర్యాధుల్లో శివజ్యోతి నగర్లో కొత్త సిమెంట్ రోడ్డు వేసారని, క్యూరింగ్ కాకముందే వాహనాలు వెలుతున్నాయని, తగు జాగ్రత్తలు తీసుకోవాలనే పిర్యాధుపై స్పందిస్తూ తగు చర్యలు తీసుకోవాలని ఇంజనీరింగ్ సిబ్బందికి కమిషనర్ సూచించారు. లీలామహాల్ సర్కిల్ విశ్వసాయి స్కూల్ వద్ద రోడ్డును ఆక్రమించారని, రామచంద్రనగర్లో దోమల బెడద ఎక్కువగా వున్నదని, భైరాగిపట్టెడలో అండర్ డ్రైనేజి కోసం త్రవ్వినప్పుడు, తమ కొళాయిని తొలగించారని, తిరిగి నీటి కొలాయిని ఏర్పాటు చేయాలని, శివజ్యోతినగర్లో నివాసిత ప్రాంతాల్లో వాణిజ్య భవనాలు నిర్మిస్తున్నారని, న్యూ బాలాజీ కాలనీలో కాలనీ అభివృద్ధికి కేటాయించిన స్థలం ఆక్రమితం కాకుండా అందులో కమ్యూనిటీ భవనం, సచివాలయం నిర్మించాలని, చింతలచేనులో 20 అడుగుల రోడ్డు నిర్మించాలని, మధురానగర్, పూలవాని గుంట, శివజ్యోతినగర్లో డ్రైనేజిపై వచ్చిన పిర్యాధులపై తక్షణమే చర్యలు చేపట్టాలని అధికారులకు తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ హరిత ఆదేశాలు జారీ చేసారు. డయల్ యువర్ కమిషనర్ కు 9, స్పందనకు 33 పిర్యాధులు, అర్జీలు రావడం జరిగింది. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ సునీత, డిప్యూటీ కమిషనర్ చంద్రమౌళీశ్వర్ రెడ్డి, మునిసిపల్ ఇంజనీర్లు చంద్రశేఖర్, వెంకట్రామిరెడ్డి, రెవెన్యూ అధికారులు కె.ఎల్.వర్మ, సేతుమాధవ్, సెక్రటరీ రాధిక, డిసిపి శ్రీనివాసులు రెడ్డి, మేనేజర్ చిట్టిబాబు, డిఈలు, ఆర్.ఐలు తదితర అధికారులు పాల్గొన్నారు.



## 9, 10వ తేదీలలో...

- డాలర్స్ గ్రూప్ ఆధ్వర్యంలో...
- స్థానిక మహతిలో మహా మేధావులతో మనోవికాస శిక్షణా తరగతులు
- డాలర్స్ గ్రూప్ అధినేత దివాకర్ రెడ్డి వెల్లడి



తిరుపతి, ఆగస్టు 7, మనం న్యూస్: మెగా ఇంపాక్ట్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు, ప్రముఖ మనోవికాస నిపుణుడు డాక్టర్ గంప నాగేశ్వరరావు మద్దతుతో, డాలర్స్ గ్రూప్ ఆధ్వర్యంలో ఈనెల 9, 10వ తేదీలలో స్థానిక మహతి ఆడిటోరియంలో మహా మేధావులు, 30 మంది ప్రముఖ విద్యావంతులచే చంద్రగిరి, తిరుపతి యువతీ యువకులకు వ్యక్తిత్వ వికాస శిక్షణా తరగతులు ఎటువంటి ప్రవేశ ఫీజు లేకుండా ఉచితంగా నిర్వహించబడతాయని డాలర్స్ గ్రూప్ ఆఫ్ చైర్మెన్ డాక్టర్ సి దివాకర్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం స్థానిక ప్రకాశం రోడ్డులోని డాలర్స్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన పత్రిక సమావేశంలో ఆయన మాట్లాడారు. యువకులు చెడు మార్గాన్ని ఎంచుకోకుండా రాష్ట్రంలోనే నగర పేరు ప్రఖ్యాతలను కీర్తింప చేసేలా అభివృద్ధి పథంలో వెళ్లాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. డిగ్రీ, ఇంజనీరింగ్, ఇంటర్మీడియట్ చదివే యువతీ యువకులు ఈ కార్యక్రమంలో పాల్గొని విద్యావంతుల ప్రసంగం ద్వారా సానుకూల దృక్పథంతో ముందుకు వెళ్లాలని కోరారు. మెగా ఇంపాక్ట్ ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రత్నశేఖర్ మాట్లాడుతూ నగరం లోని యువతీ యువకులు మంచి మార్గంలో ఉండాలని ఆలోచనతో ఈ కార్యక్రమానికి అయ్యే ఖర్చులను మొత్తం డాలర్స్ గ్రూప్ చైర్మన్ డాక్టర్ దివాకర్ రెడ్డి భరిస్తానని ముందుకు రావడం ఎంతో సంతోషదాయకమని కృతజ్ఞతలు తెలిపారు. ఇంపాక్ట్ ఫౌండేషన్ డైరెక్టర్ నారాయణ మాట్లాడు తూ ఈ కార్యక్రమంలో పాల్గొన్న యువతీ యువకులు ఉచితంగా భోజన, నీటి వసతి కూడా ఏర్పాటు చేయబడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇంపాక్ట్ ఫౌండేషన్ ట్రైనర్ తహరునిస బేగం, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



### మంచి దారిలో వచ్చి రుజువు చేయాలి...

### - డాలర్స్ గ్రూప్ ఆఫ్ చైర్మన్ డాక్టర్ సి దివాకర్ రెడ్డి పిలుపు

18 సంవత్సరాలు పైబడిన యువతి యువకులు ఈ కార్యక్రమంలో పాల్గొని అభివృద్ధి పథంలో నడవాలని, మన జిల్లాకు మంచి పేరు తేవాలని, రాష్ట్రంలోనే మన నగరం చదువులో ముందు పదంలో ఉందని రుజువు చేయాలని కోరారు. యువతీ యువకుల చదువు విషయంలో తాను ఎప్పుడూ ముందు ఉంటానని, ఎవరికి ఏ కష్టం వచ్చినా ఆదుకుంటానని పేర్కొన్నారు. కావున ఈ కార్యక్రమంలో తప్పకుండా యువతీ యువకులు, చదువు మధ్యలో నిలిపివేసిన విద్యార్థిని విద్యార్థులు పాల్గొని జ్ఞానాన్ని, మంచి ఉద్యోగ అవకాశాలు పొందాలని పిలుపునిచ్చారు.

## జర్నలిస్టు పిల్లలకు ఉచిత విద్యపై కలెక్టర్ హామీ...!

- అర్హత ఉన్న వాళ్లకు రెండో దశలో అక్రిడేషన్ మంజూరు
- జర్నలిస్టులకు చిత్తూరు కలెక్టర్ షన్మోహన్ హామీ



చిత్తూరు, ఆగస్టు 7, మనం న్యూస్: చిత్తూరు జిల్లాలో వర్కింగ్ జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు పాఠశాలల్లో ఉచిత విద్యను అందించడానికి కలెక్టర్ షన్మోహన్ హామీ ఇచ్చారు. చిత్తూరు ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు లోకనాథన్, అశోక్కుమార్.. ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్లో కలెక్టర్ షన్మోహన్ను కలిసి వినతిప త్రం ఇవ్వడం జరిగింది. జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు విద్యా సంస్థల్లో ఉచిత విద్యను అందివ్వాలని కోరగా కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. జిల్లా విద్యాశాఖ అధికారిని పిలిపించి మాట్లాడి, దీనిపై సానుకూలంగా నిర్ణయం తీసుకుంటామన్నారు. ఇక జిల్లాలో పలువురు జర్నలిస్టులకు అక్రిడేషన్లు మంజూరు చేయకపోవడంపై కలెక్టర్ దృష్టికి తీసుకురాగా.. ఈవారంలో మలిదశ అక్రిడేషన్ కమిటీ సమావేశం నిర్వహించి, అందరికీ కార్డులు అందచేస్తామన్నారు. ఎన్నికల విధులను నిర్వర్తించే పాత్రికేయులకు సైతం పోస్టల్ బ్యాలెట్ అవకాశం కల్పించాలని కోరగా, దీనిపై ఉన్నతాధికారులతో మాట్లాడుతానన్నారు. చిత్తూరు ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో త్వరలోనే మీట్ ద ప్రెస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని కలెక్టర్ చెప్పారు. కలెక్టర్ను కలిసిన వారిలో చిత్తూరు ప్రెస్ క్లబ్ కోశాధికారి పవణ్, ఉపాధ్యక్షుడు మహేష్, సీనియర్ పాత్రికేయులు సుభాష్బాబు, శ్రీనివాసమూర్తి, రమేష్బాబు, శివకుమార్, యాదవేంద్రరెడ్డి, చంద్రప్రకాష్, మస్తాన్ తదితరులు ఉన్నారు.

## మండలంలోని మూడు వార్డుకు ఎలక్షన్ నోటిఫికేషన్ విడుదల



శాంతిపురం,ఆగస్టు 7, మనం న్యూస్ : రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశానుసారం శాంతిపురం మండలంలో ఖాళీగా ఉన్న కడపల్లి పంచాయతీ పదవ వార్డు, మఠం పంచాయతీ పదవ వార్డు మరియు దండి కుప్పం పంచాయితీ మూడవ వార్డు ఖాళీగా ఉన్న స్థానాలకు 08.08.2023 నుండి 10.08.2023 వ తేదీ వరకు ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు మండల పరిషత్ కార్యాలయం వద్ద నామినేషన్లు స్వీకరించ బడుతుందని,19 ఆగస్టు 2023 ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు సంబంధిత పంచాయితీలలో ఎన్నికలను నిర్వహించ బడుతుందని ఆ తర్వాత అదే రోజు పోలైన ఓట్లను లెక్కించి గెలుపొందిన అభ్యర్థులకు డిక్లరేషన్ కాపీలు ఇవ్వడం జరుగుతుందని శాంతిపురం ఎంపీడీవో ఏఎస్ హేమమాలిని తెలిపారు. ఎన్నికల కు సంబంధించి పూర్తి వివరాలు మండల పరిషత్ కార్యాలయంలో ఉంచబడిందని,ఆసక్తిగల అభ్యర్థులు వారి యొక్క నామినేషన్ పత్రాలను మండల పరిషత్ కార్యాలయంలో ఎన్నికల అధికారికి సమర్పించాలని సూచించారు.

## విధులు భద్రత కోసం మహిళా పోలీసుల వినతి



శ్రీకాళహస్తి, ఆగస్టు 7, మనం న్యూస్ : నియోజకవర్గ శాసన సభ్యులు బియ్యపు మధుసూధన్ రెడ్డి ని శ్రీకాళహస్తి మహిళా పోలీస్ లు కలిసి తమ విధుల భద్రత కోసము వినతి పత్రాలు సమర్పించారు. సోమవారం వైసిపీ కార్యాలయంలో అయన కు వినతిపత్రం అందజేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విధులు నిర్వహించె మహిళా పోలీసుకు సరైన జాబ్ చార్ట్ లేనందున క్షేత్ర స్థాయిలో అనేక ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. ప్రత్యేకమైన లైన్ డిపార్ట్మెంట్ లేనందున ఎదురుకుంటున్న సమస్యలు గురించి వివరించి తమకు హోం శాఖ మాత్రమే మాతృ శాఖ గ కొనసాగిస్తు ఉద్యోగ భద్రత కల్పిస్తు పట్టిష్ఠమైన మహిళా పోలీసు చట్టం తిసుకురవాలని కోరారు. తమ సమస్యలను ముఖ్యమంత్రి .జగన్ మోహన్ రెడ్డి దృష్టికి తీసుకు వెల్లవలసినది గాకోరారు. కార్యక్రమములో రాష్ట్ర ప్రధాన అధ్యక్షురాలు మహాలక్ష్మి, జిల్లా ప్రధాన అధ్యక్షురాలు రత్న మాలిని,జిల్లా ప్రధాన కార్యదర్శి జి.శ్రీ లక్ష్మి, చాముండేశ్వరి ఆధ్వర్యంలో జిల్లా ఉప కార్యదర్శి బత్తెమ్మ, శ్రీకాళహస్తి సబ్ - డివిజన్ మహిళ పోలీసులు పాల్గొన్నారు.

## బ్రేక్ ఫెయిలై బోల్తా పడిన ఉషోదయ బస్సు

బంగారుపాలెం, ఆగస్టు 7, మనం న్యూస్ : బంగారుపాలెం మండలంలోని ఉషోదయ బస్సు సోమవారం ఉదయం 7 గంటలకు బోడబండ్ల సమీపంలో ఉషోదయ బస్సు బ్రేక్ ఫెయిల్ అయి కాడముతో రోడ్డు పక్కనే కాలువలోకి బోల్తా పడింది. ఈ బస్సులో ఉషోదయ స్కూల్ విద్యార్థులు దాదాపు 20 మంది ఉండగా ఇందులో ఏడుగురు విద్యార్థులకు క్షేమముగా బయటపడ్డారు. ఇందులో ముగ్గురికి స్వల్ప గాయాలు అయింది. ఓ విద్యార్థికి చెయ్యి నలిగినట్లు విద్యార్థులు తెలిపారు. బంగారుపాలెం పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని పశు రికార్డులను పరిశీలించారు. ఉషోదయ డ్రైవరు చగాచగా వ్యవహరించడంతో ప్రమాదం తప్పిందని స్థానికులు తెలిపారు. ఇంకనైనా ఉషోదయ యాజమాన్యం వాహనాన్ని బాగా నడిపి కండిషన్ పెట్టుకోవాలని గ్రామస్తులు వాపోతున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీ పట్టు తప్పుతోందా?

హోళగుంద, ఆగస్టు 07, మనం న్యూస్: ఆలూరు నియోజకవర్గం హోళగుంద మండలంలో తెలుగుదేశం పార్టీ పట్టు తప్పుతోందని, ఇలా అయితే రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీకి హోళగుంద మండలంలో క్యాడర్ లేకుండా పోతుందని పలువురు చోటా నాయకులు, కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తెలుగుదేశం పార్టీ నిర్వహించే కార్యక్రమాలకు మండలంలోని కొంతమంది సీనియర్ నాయకులు తప్ప చోటా నాయకులు కార్యక్రమాలకు డుమ్మా కొడుతున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. పార్టీలోని కొందరు సీనియర్ నాయకులు, చోటా నాయకులు మరియు కార్యకర్తలు అంటే నిర్లక్ష్య ధోరణి వల్ల పార్టీ పట్టు కోల్పోతున్నట్లు పలువురు చర్చించుకుంటున్నారు. కొంతమంది నాయకులు మరియు కార్యకర్తలు తెలుగుదేశం పార్టీ ఎటువంటి కార్యక్రమాలు నిరవ్వాంచి ఇక్కడున్న సీనియర్ నాయకులు తమకు సమాచారం ఇవ్వడం లేదని, ఇలా అయితే పార్టీలో పని చేయడం ఎందుకని పక్క చూపులు చూస్తున్నట్లు ఆ పార్టీ కార్యకర్తలే చర్చించుకుంటున్నారు. వైసిపి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని ఈ మధ్యకాలంలో ఆలూరు నియోజకవర్గ ఇన్చార్జ్ కోట్ల సుజాతమ్మ ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు నిర్వహించడం మొదలుపెట్టారు. అయితే ఈ కార్యక్రమాలకు చోటా నాయకులకు మరియు కార్యకర్తలకు సమాచారం ఇవ్వకపోవడం, పత్రికా విలేకరులకు సమాచారం అందకపోవడంతో ఈ కార్యక్రమాలు ఆశించినంతగా ప్రజల్లోకి తీసుకువెళ్లలేకపోతున్నారు.

నామ్ కే వాస్తే నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్న పరిస్థితి నెలకొంది. పార్టీలో పదవులు ఉన్న కొందరు బడా నాయకుల మధ్య మనస్పర్ధలు ఉండడం,పార్టీ మరియు పార్టీ కార్యక్రమాలపై నిర్లక్ష్య ధోరణి వల్లనే ఈ పరిస్థితి నెలకొందని కార్యకర్తలు, చోటా నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా పార్టీ ఇంచార్జ్ కోట్ల సుజాతమ్మ హోళగుంద మండలంలోని బడా, చోటా నాయకులతో మాట్లాడి, సామాజిక సమీకరణలను, పార్టీకి అపరిమితమైన సేవలు అందిస్తున్న చోటా నాయకులను దష్టిలో పెట్టుకొని, సమన్యాయంతో పదవీ బాధ్యతలు ఆవశ్యకత ఉందని, తద్వారా ఖచ్చితంగా మండలంలో పార్టీ పుంజు కుంటుందని పలువురు ధీమా వ్యక్తం చేస్తున్నారు. అయితే పార్టీ ఇన్చార్జి నిర్ణయం ఎలా ఉంటుందో, ఈ విషయంపై ఎలాంటి చర్యలు తీసుకుం టారో వేచి చూడాలి మరి.

## రైతులు, చేనేతలవి.. దీన గాథలే

- దేశం కోసం త్యాగం చేసిన చేనేతలు..
- చేనేతల్లో పేదరిక స్థాయి తగ్గించాలి
- జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొంకతి లక్ష్మీనారాయణ




కర్నూలు,ఆగస్టు 7 మనం బ్యూరో : 'చే బదులు' కోసం ఇతరుల దగ్గర 'చేతులు సాచే' పరిస్థితులలో మార్పు తెచ్చే నాయకత్వం కావాలనీ, చేనేతలో పేదరిక స్థాయిని.. తగ్గించేందుకు ప్రభుత్వాలు కషి చేయాలనీ జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, కొంకతి లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. ''జాతీయ చేనేత'' దినోత్సవం సందర్భంగా.. ఎమ్మిగనూరు పట్టణంలో రాయలసీమ ప్రాంతీయ పద్మశాలి సంఘం అధ్యక్షులు కొంకతి లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో... పేద చేనేత కళాకారులను సన్మానించి, నిత్యవసర వస్తువులు పంపిణీ కార్యక్రమం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులది, చేనేతలది ఒకటే దీనా గాథలే!!. రైతు బాధలు కనపడతాయి. చేనేత వెధలు కనబడవనీ ఆయన విచారం వ్యక్తం చేశారు. చేనేతకు జరుగుతున్న అన్యాయంపై దేశవ్యాప్తంగా చర్చా కార్యక్రమం జరిపి, చేనేతలకు న్యాయం జరగాలని కొంకతి లక్ష్మీనారాయణ ఆశాభావం వ్యక్తం చేశారు. దేశ సాంస్కతిక ఔన్నత్యానికి చేనేత చిహ్నం. అలాంటి చేనేతకు చెదలు పట్టే వ్యవస్థల నుంచి.. కాపాడేందుకు చైతన్యవంతమైన యువతీ, యువకులుముందుకు రావాలని, అన్ని రాజకీయ పార్టీలు రాబోవు అసెంబ్లి, పార్లమెంట్ ఎలక్షన్ లలో ఎమ్మెల్యే, ఎంపి టికెట్స్ కేటాయించాలి అని, ఈ సందర్భంగా రాయలసీమ ప్రాంతీయ పద్మశాలి సంఘం పిలుపునిచ్చింది.

## డ్రైనేజీ కాలువ పనులను ప్రారంభించిన 15వ వార్డు కౌన్సిలర్ సుకన్య



డోన్, ఆగస్టు 07,(మనం న్యూస్): : పట్టనము లో 15వ వార్డు, అమ్మ టెల్ సర్కిల్లో నూతనంగా డ్రైనేజ్ కాలువ పనులకు 15వ వార్డు కౌన్సిలర్ సుకన్య టెంకాయ కొట్టి ప్రారంభించడం జరిగింది. గతంలో అమ్మ టెల్ సర్కిల్లో ఎటువంటి కాలువలు లేనందున షాపులు టెల్స్ వాళ్ళు రోడ్డుమీదే నీళ్ల చెల్లేవాళ్లు. మురికినీళ్లుగా మారి దోమలు ఈగలు ఎక్కువయ్యాయి, అలాగే వచ్చి పోయే ప్రయాణికులకు డ్రైనేజ్ వాసన సమస్య ఉండేది. ఇప్పుడు ఈ కాలువ నిర్మించడం ఎంతో సంతోషకరంగా ఉంది బుగ్గన వచ్చాకే డోన్ రూపు రేఖలు మారాయని ప్రజలు వాపోయారు. ఈ కార్యక్రమంలో 16వ వార్డు త్రివర్ణ కాలనీ ఇన్చార్జ్ భాస్కర్ వైసిపి నాయకులు దేవా కాంట్రాక్టర్ కటిక మహేష్ తదితరులు పాల్గొన్నారు..

## పాతపేట పాఠశాలలో వృత్తి విద్యా కోర్సుకు కంప్యూటర్లు పంపిణీ



డోన్, ఆగస్టు 07,(మనం న్యూస్) : డోన్ పట్టణం పాతపేట నందలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు వత్తి విద్యా కోర్సులను నడుపుతున్నట్లు ప్రధానోపాధ్యాయులు వెంకట సుబ్బారెడ్డి తెలిపారు. ఈరోజు ఐటి %ఓ ఐటిఇఎస్ కోర్సులో విద్యార్థులకు శిక్షణ ఇవ్వడానికి సమగ్ర శిక్ష అధ్వర్యంలో 5 కంప్యూటర్లు, ప్రింటర్ తో పాటు ప్రొజెక్టర్ ను ఇన్స్టాల్ చేయడం జరిగిందన్నారు. నేటి నూతన పోకడలకు అనుగుణంగా విద్యార్థులకు కంప్యూటర్లో శిక్షణ ఇచ్చి, విద్యార్థులను సర్వతోముఖాభివద్ధి చెందించగలమని వొకేషనల్ ట్రైనర్ అల్లిపీరా, మహేష్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు సుబ్బారెడ్డి, శివప్రసాద్, వెంకట రమణ, లక్ష్మయ్య, బాబు, ప్రసాద్ రావు, తదితరులున్నారు.

## వైద్య, విద్యను అందని ద్రాక్ష చేయడమే సీఎం లక్ష్యమా?

- జీవోలు 107, 108 ఉపసంహరించుకోవాలి
- సీఎంకు బహిరంగ లేఖ
- కె.భాస్కర్ పీడీఎస్‌యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి




కర్నూలు, ఆగస్టు 07, మనం న్యూస్ : వైద్య విద్యను వ్యాపారం చేయడం తగదని, ప్రభుత్వ వైద్య కళాశాలల్లో కన్వీనర్ కోటా సీట్ల తగ్గింపును విరమించుకోవాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీడీఎస్‌యూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.భాస్కర్ డిమాండ్ చేశారు. తిరుపతి నగరంలో సోమవారం నాడు నారాయణపురంలోని పీ డీ ఎస్ యూ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిరంకుశంగా తీసుకొచ్చిన జీవోలు 107, 108లు తక్షణమే ఉపసంహరించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం మెడికల్ కాలేజీలను వ్యాపార కేంద్రాలుగా మార్చే విధంగా జీవో నెం:107, 108లను తీసుకొచ్చింది. మూడు కేటగిరీలుగా సీట్లను విభజించి, వాటిలో 50% సీట్లను సెల్ఫ్ ఫైనాన్స్, ఎన్ఆర్ కేటగిరీలకు కేటాయించడం వల్ల ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ విద్యార్థులకు తీరని అన్యాయం జరుగుతుందని అన్నారు.

కేవలం 25% సీట్లకు మాత్రమే రిజర్వేషన్ అమలు చేయడం సరికాదని,రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయంతో వైద్య విద్యార్థులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. పేద, సామాన్య, మధ్యతరగతి వర్గాల వారికి వైద్య విద్యను అందని ద్రాక్ష చేయడమే సిఎం జగన్మోహన్ రెడ్డి లక్ష్యమా అని ప్రశ్నించారు. నూతన మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేస్తున్నామని ఆర్భాటంగా ప్రకటించడం మెడికల్ సీట్ల అమ్మకానికేనా అని అనారు. కేవలం డబ్బున్న వారికే వైద్య విద్య దొరుకుతుందని అన్నారు. విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులు చేయడమంటే వ్యాపార దక్కోణమేనాని వాపోయారు. వైద్య విద్యను వ్యాపారపరం చేయడానికేనా అని అన్నారు. ప్రభుత్వ వైద్య కళాశాలల్లో కన్వీనర్ కోటా సీట్ల తగ్గింపు విరమిం చుకోవాలని, రాష్ట్ర ప్రభుత్వం ఏకపక్షంగా తీసుకొచ్చిన జీవోలు 107, 108లను తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తున్నాం. లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమం చేస్తామని హెచ్చరిం చారు. ఈ కార్యక్రమంలో పీ డీ ఎస్ యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆదిశేషు, రాష్ట్ర కోశాధికారి మహేంద్ర బాబు, జిల్లా అధ్యక్షులు మహేష్ మొదలైన వారు పాల్గొన్నారు.

## నేడు నీటిపారుదల సలహా మండలి సమావేశం

- ఆయకట్టుకు సాగు నీటి విడుదలపై నిర్ణయం
- ఆరు తడి పంటలకే సాగు నీరు ?

కర్నూలు, ఆగస్టు 7 మనం బ్యూరో : నీటి పారుదల సలహా మండలి సమావేశం (ఐ ఏ బి )ఈనెల మంగళవారం జరగనుంది.ఈ సమావేశంలో జిల్లాలోని ఆయకట్టుకు సాగునీటి విడుదలపై నిర్ణయం తీసుకోనున్నారు .జిల్లాలో ఆయకట్టుకు ప్రధానంగా తుంగభద్ర దిగువ కాలువ, తుంగభద్ర ఎగువ కాలువ, కర్నూలు కడప కాలువ, తెలుగుగంగా ,ఎస్సార్ బీసీ, హంద్రీనీవా ప్రాజెక్టులకు సాగునీటిని విడలు చేయాల్సి ఉంది . ఖరీఫ్ సీజన్ కు సంబంధించి జూన్ ఆఖరులో గాని ,ఆగస్టు మొదటి వారంలో గాని సాగునీటినీ విడుదల చేయాల్సి ఉంది .అయితే ఎగువనున్న కర్ణాటక రాష్ట్రంలోని తుంగభద్ర జలాశయం, కర్నూలు జిల్లాలోని శ్రీశైలం జలాశయంలో తగిన నీటిమట్టం లేనందున ఆయకట్టుకు సాగునీటి విడుదలపై జాప్యం జరుగుతూ వస్తోంది.ప్రస్తుతం జలాశయాల్లో నీటి సామర్థ్యాన్ని బట్టి ఆయకట్టుకు నీటి విడుదలపై ఈ నెల 8వ తేదీన జరిగే జిల్లా నీటిపారుదల సలహా మండలి సమావేశంలో సభ్యులు నిర్ణయం తీసుకోనున్నారు. కర్ణాటక రాష్ట్రంలోని తుంగభద్ర జలాశయం నుండి తుంగభద్ర దిగువ కాలువ ,తుంగభద్ర ఎగువ కాలువకు సాగునీటి విడుదల చేయాల్సి ఉంది.అయితే ఈ జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 1633 అడుగులకు గాను ,ప్రస్తుతం 16 27 అడుగులు మాత్రమే ఉంది .అలాగే శ్రీశైలం జలాశయం నుంచి తెలుగు గంగా, ఎస్సార్ బీసీ, హంద్రీనీవా కాలువకు, సుంకేసుల జలాశయం నుంచి కేసీ కాలువకు నీటిని విడుదల చేయాల్సి ఉంది. శ్రీశైలం జలాశయంలో ప్రస్తుతం 885 అడుగులకు గాను ,860 అడుగులు మాత్రం నిలువ ఉంది.దీంతో ఈ ఏడాది పూర్తిస్థాయిలో ఆయకట్టుకు సాగునీటి విడుదలపై అధికారులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.ఆయకట్టు కింద ఎక్కువగా వరి పంటలు సాగు చేస్తారు .అయితే ప్రాజెక్టులలో తగిన నీటిమట్టం లేనందున కేవలం ఆరుతడి పంటలకు మాత్రమే సాగునీటి విడుదల చేసే అవకాశం ఉన్నట్లు అధికార వర్గాలు భావిస్తున్నాయి.ఎప్పటినుంచి ఎంతవరకు, ఎన్ని వేల ఎకరాలకు ఆయకట్టుకు సాగునీటి విడుదల చేయాలి అన్నదానిపై ఈ సమావేశంలో నిర్ణయం తీసుకోనున్నట్లు నీటిపాదల శాఖ అధికారులు పేర్కొంటున్నారు.

## మండల విద్యాభివృద్ధికి కృషి చేస్తా

- ఎంఈఓ



గడివేముల, ఆగస్టు 7 (మనం న్యూస్) : గడివేముల మండల విద్యాభివద్ధికి కషి చేస్తానని మండల విద్యాశాఖ అధికారి 2 ఎం. విమల వసుంధర దేవి పేర్కొన్నారు. సోమవారం గడిగరేవుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా పనిచేసి గడివేముల ఎంఈఓ 2 గా బదిలీపై వెళ్లిన శ్రీమతి ఎన్. విమల వసుంధర దేవి గారిని గడిగరేవుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల సిబ్బంది మరియు గ్రామ సర్పంచ్ తదితరులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ మండలంలో నాడు – నేడు పనులు వేగవంతంగా జరుగుతున్నాయని, జెవీకే కిట్లు, గ్రాస్ ఎన్రో ల్మెంట్ రేషియో (జిఈఆర్) నమోదు కార్యక్రమాలను వంద శాతం పూర్తి చేయాలని ఆమె ఉపాధ్యాయులను కోరారు. తనకు ఘనంగా సన్మానం చేసినందుకు అందరికీ ఆమె కతజ్ఞతలు తెలిపారు. గ్రామ సర్పంచ్ బి.ఎస్. రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ ఎన్. విమల వసుంధర దేవి మేడం 2019 లో గడిగరేవుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం గా బాధ్యతలు చేపట్టి పాఠశాల అభివద్ధికి , విద్యార్థులు నమోదు పెంపునకు కషి చేశారని ఆమె సేవలను కొనియాడారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు జె. రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు పదవ తరగతి విద్యార్థులపై ప్రత్యేక దష్టి పెట్టి వంద శాతం ఉత్తీర్ణతకు కషి చేయాలని ఆయన కోరారు. సమావేశంలో ఎంపీటీసీ సభ్యురాలు జక్కుల సావిత్రి, విద్యా కమిటీ చైర్మన్ వి. శ్రీనివాసులు ఉపసర్పంచ్ గోదాప్రసాద్ మాజీ విద్యా కమిటీ చైర్మన్ చింతల గోవిందరాజులు, ఉపాధ్యాయులు దస్తగిరమ్మ, నగిరి శ్రీనివాసులు, చంద్రావతి, రాంపుల్లా రెడ్డి, మల్లికార్జున, కోమలమ్మ, పుష్ప కుమారి, ప్రతాపరెడ్డి , శ్రీరాములు, మారెన్న, కవిత, ప్రసన్న లక్ష్మి, లక్ష్మీదేవి, లలితమ్మ తదితరులున్నారు.

## ప్రజా గాయకుడు గద్దర్‌కు ఘన నివాళి

ఆదోని, ఆగస్టు 7 మనం న్యూస్ : మాల మహానాడు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆదోనిలో ఘనంగా సంతాప సభ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని మాల మహానాడు కర్నూలు జిల్లా అధ్యక్షులు మహానంది మాట్లాడుతూ ప్రజా గాయకుడు నిరుపేద పాలిట పెన్నిధిబడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి తెలంగాణ రాష్ట్ర మెదక్ జిల్లా తుప్రాన్ ముద్దుబిడ్డ నౌక గుమ్మడి విట్టల రావు అలియాస్ గద్దర్ నదియాడే సూర్యుడు అతడు అస్తమించలేదని సూర్యుడు ఎప్పుడు అస్తమించడని మరోచోట ఉదయించే ఉంటాడని గద్దర్ కూడా సూర్యుడు వంటి వాడేనని ఈ వరకు బడుగు బలహీన వర్గాల కోసం పోరాడి పెత్తందారీ ఆర్థిక దోపిడీ వర్గాల గుండెల్లో నిద్రపోయిన గద్దర్ ప్రజా గాయకులకు మార్గదర్శకులుగా నిలిచారని వారన్నారు. అలాగే దళితుల కోసం వారి హక్కుల కోసం ఎన్నో మార్లు పిడుగులకు తుపాకీ తూటాలకు సహించి అలుపెరుగని వీరుడుగా విప్లవ జ్యోతిగా మన్యం దొర అల్లూరు సీతారామరాజుల పోరాటపటిమను ఆయన ఆశయాలను ఆయన ఆటలు పాటలు సమ సమాజ నిర్మాణం కోసం చేస్తాయని ఆయన అన్నారు. ఆయన ఆశయాల కోసం అందరూ పైనించాలని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలోఆస్పరి మండల కన్వీనర్ భరత్. అంబేద్కర్ నగర్ కన్వీనర్ నరసింహులు. కైరింపుల ఈరన్న. బసవరాజు. మాల మహానాడు ఆలూరు తాలూకా స్టూడెంట్ యూనియన్ లీడర్ హరికష్ణ. విజయ్. తదితరులు పాల్గొన్నారు.



## తిరుమల తిరుపతి దేవస్థానం(టీటీడీ) పాలకమండలిలో గిరిజనులకు స్థానం కల్పించాలి

- టీఎస్ఎఫ్ నాయకులు డిమాండ్



కర్నూలు, ఆగస్టు 7, మనం న్యూస్ : తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడి) పాలకమండలిలో గిరిజనులకు అవకాశం కల్పించాలని టీ ఎస్.ఎఫ్ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ట్రైబల్ స్టూడెంట్ ఫెడరేషన్(టీఎస్ఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు రాగిరి చంద్రప్ప మాట్లాతూ స్వాతంత్ర ము సిద్ధించి 75 ఏళ్ళు పూర్తి అయినప్పటికీ తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి ఏర్పాటులో గిరిజనులకు నేటికి స్తానం కల్పించకుండా ఉండకపోవడం సిగ్గుచేటు అన్నారు.జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం 50 శాతం నామినేటెడ్ పదవుల్లో బడుగు వర్గాలకు పదవులు ఇస్తామని టీటీడీ పాలకమండలిలో స్థానం కల్పించలేదు, అంటే గిరిజనులు టీటీడీ పాలకమండలి లో అంటరానివారుగా చూస్తున్నారు. భవిష్యత్తులో జరగబోయే టీటీడీ పాలకమండలిలో గిరిజనులకు అవకాశం కల్పించకపోతే ఈ రాష్ట్ర ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు అన్నారు. ఈ కార్యక్రమంలో టీ ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షుడు రామరాజు, జిల్లా కార్యదర్శి పి వెంకటేశ్ ,నాయకులు గౌతమ్ నాయక్,విజయ్ కుమార్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మణిపూర్ నిందితులను ఉరి తీయాలి

- దాదిపోగు నవీన్ మాదిగ



వెల్దుర్తి, ఆగష్టు 7(మనంన్యూస్) : మణిపూర్ రాష్ట్రంలో ఆదివాసి గిరిజన మహిళల పట్ల దుండగులు ప్రవర్తించిన తీరును తీవ్రంగా ఖండిస్తున్నామని ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దాదిపోగు నవీన్ మాదిగ అన్నారు.మణిపూర్ తీరును నిరసిస్తూ వెల్దుర్తిలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిరసన తెలియజేసి మండల తాసిల్దార్ కి వినతి పత్రం అందజేసిన అనంతరం నవీన్ మాదిగ మాట్లాడుతూ మణిపూర్ రాష్ట్రంలో ఆదివాసి లపై దాడులు హత్యలు, హత్యాయత్నాలు, మహిళల సంఘటన జరిగిమూడు నెలలు అవుతున్నా ఇంతవరకు కేంద్ర ప్రభుత్వం స్పందించకపోవడం హాస్యాస్పదం దళిత మహిళ క్రైస్తవులపై అనగారి వర్గాలపై ఇటువంటి ఘాతకానికి పాల్పడిన వారిని ఉరిశిక్ష విధించాల్సిందిగా డిమాండ్ చేశారు. అంతే కాకుండా మణిపూర్లో 300 క్రైస్తవుల చర్చిలు, 25 దేవాలయాలు, పలు విద్యాసంస్థలు, వేల ఇల్లు, జాతుల వైరుధ్యం వల్ల నేలమట్టం అవుతున్నా, 120 మంది పౌరులు దాడులలో మరణించినా, అన్ని ప్రభుత్వ వ్యవస్థలు అచేతనమై ఆఖరికి ప్రపంచంలోని అన్ని ప్రధాన వార్తా పత్రికల్లో మణిపూర్లో జరుగుతున్న అఘాయిత్యాల గురించి మొదటి పేజీలో వచ్చేవరకు బయట ప్రపంచానికి తెలియదంటే ఆ రాష్ట్రంలో ఏం జరుగుతుందో ఇట్లే తెలిసిపోతుందని వాపోయారు.ఏమీ తెలియకూడదు అనే ఉద్దేశంతో ఇంటర్నెట్ సేవలను ఆపి క్రైస్తవుల, దళితులు, ఆదివాసుల జాతిని ఒక క్రమ పద్ధతిలో నిర్మూలించటానికి పెద్ద కుట్ర జరుగుతుందని తెలిపారు.. లా అండ్ ఆర్డర్ ను కంట్రోల్ చేయడంలో, ఆ రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. మహిళలపై ఆకతాయిలకు పాల్పడిన వారికి ఉరిశిక్ష విధించి, భవి ష్యత్తులో ఇటువంటి ఆకత్యాలు చేయడానికి ఎవరైనా భయపడే టట్లు ఉరిశిక్ష విధించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎంఆర్పీఎస్ జిల్లా నాయకులు కష్ణ, రాముడు, మండల నాయకులు యళ్లకష్ణ, పెద్ద రంగడు పుల్లయ్య మధు ఎల్లయ్య తదితరులున్నారు.

## గ్రామ సేవకుల సమస్యలను పరిష్కరించాలి

- సిఐటీయు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి అంజిబాబు



నందికోట్కూరు, కర్నూల్ ఆగస్టు 7 మనం న్యూస్ : గ్రామ సేవకుల సమస్యలను పరిష్కరించాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం డి అంజిబాబు డిమాండ్ చేశారు సమస్యల పరిష్కారం కోసం స్థానిక గాంధీ చౌక్ దగ్గర గ్రామ సేవకులు నిరసన దీక్షలు చేపట్టారు వీఆర్ఏల సంఘం జిల్లా అధ్యక్షులు అంజి అధ్యక్షతన జరిగినకార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ జగన్ గతంలో గ్రామ సేవకులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు .పే స్కేల్‌ను అమలు చేయాలని కోరారు పక్క రాష్ట్రమైన తెలంగాణలో వీఆర్ఏల వ్యవస్థను రద్దుచేసి వీఆర్ఏలనందరిని గవర్నమెంట్ ఉద్యోగులుగా నియమించడం జరిగిందని ఆయన తెలియజేశారు. రాష్ట్రంలో గతంలో ఉన్న జీవోలను కాకుండా కొత్తగా జీవోలను తెస్తూ ప్రమోషన్లకు రాకుండా రాష్ట్ర ప్రభుత్వం అడ్డుపడుతుందని విమర్శించారు. ఇంటర్మీడియట్ చదివిన ప్రతి ఒక్కరికి ప్రమోషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. డిగ్రీ అర్హతగా ఉండాలని నిబంధనలను తొలగించాలని కోరారు. గతంలో విఆర్ఎల్ నుంచి రికవరీ చేసిన డబ్బు మొత్తాన్ని చెల్లించాలని కోరారు. గ్రామ సేవకుల కుటుంబంలో వారసత్వ హక్కుగా ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని కోరారు.రెండు రోజుల దీక్షలు అనంతరం విజయవాడలో నిరసన కార్యక్రమాలు కొనసాగిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఈరన్న, వీఆర్ఏల సంఘం జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు ,జిల్లా నాయకులు మల్లయ్య, ప్రహల్లాద తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి విశేష అభిషేకం



శ్రీశైలం , ఆగస్టు 7, మనం న్యూస్ : శ్రీశైలం పుణ్యక్షేత్రంలో లోక కళ్యాణం కోసం దేవస్థానం వారు మంగళవారం రోజున ఉదయం ఆలయ ప్రాంగణం లోని కుమార స్వామి వారి గుడిలో సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి విశేషాలు పూజాదికాలు నిర్వహించ బడ్డాయి. ప్రతి మంగళవారం మరియు కత్తికా నక్షత్రం, షష్ఠి తిథి రోజులలో శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి ఈ విశేషాభిషేక పూజారికాలు నిర్వహించ బడతాయి. దేవస్థానం వారు ఈ పూజలు సర్కారీ సేవగా స్వామివారికి నిర్వహిస్తారు. కుమార స్వామి వారికి పూజలు జరపడం వలన లోక కళ్యాణమే కాకుండా ప్రతి ఒక్కరికి ఉద్యోగ వ్యాపార వ్యవహారాలలో ఆటుపోట్లు తొలగి ఆయా పనులు సక్రమంగా జరుగుతాయి. సుబ్రహ్మణ్యేశ్వర స్వామి అను గ్రహంతో శత్రుభాధలు గ్రహ పీడలు దష్టి దోషాలు మొదలైనవి తొలగి పోతాయి అలాగే సంతానం కోసం పూజించేవారికి తప్పక సంతాన భాగ్యం లభిస్తుంది. ఈ అభిషేకానికి ముందుగా దేశం శాంతి సౌభా గ్యాలతో విరాజిల్లాలని ప్రకతి వైపరీత్యాలు సంభవించకుండా సకాలం లో తగినంత వర్షాలు కురిచి పంటలు బాగా పండాలని పాడి సమృ ద్ధిగా ఉండాలని జనులకు ఆయురారోగ్యాలు కలిగి వారికి అకాల మర ణాలు రాకుండా ఉండాలని దేశంలో అగ్ని ప్రమాదాలు వాహన ప్రమా దాలు మొదలైనవి జరగకుండా ఉండాలని జనులందరూ సుఖసంతో షాలతో ఉంటూ అర్చక స్వాములు సంకల్పాన్ని పఠించారు. తరువాత ఈ కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహాగణపతి పూజ జరిపిం చబడింది. అనంతరం సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి అభి షేకం అర్చన తర్వాత సుబ్రహ్మణ్య స్తోత్రాన్ని పారాయణాలు చేయ బడ్డాయి. సుబ్ర హ్మణ్యేశ్వర స్వామి అభిషేకంతో స్వామివారికి పంచామతాలైన పాలు పెరుగు తేనె నెయ్యి కొబ్బరినీళ్లు మరియు వివిధ పండ్ల రసాలైనా దానిమ్మ కమలా ద్రాక్ష అరటి మొదలైన వాటితో అభిషేక కార్యక్రమం నిర్వహించడం జరిగింది ముఖ్యంగా వివిధ పళ్ళ రసాలతో చేసే అభిషేకంతో ఎంతో ఫలితం ఉంటుందని ఆగమాలు చెబుతున్నాయి.

## రాఘవేంద్రుని ఉత్సవాలకు కర్ణాటక సీఎంకు ఆహ్వానం



మంత్రాలయం, ఆగస్టు 7, (మనం న్యూస్): మంత్రాలయంలో ఈనెల 29 నుంచి సెప్టెంబర్4 వరకు జరుగు 352 వ, శ్రీ రాఘవేంద్ర స్వామి ఆరాధన మెత్సవాలకు రావాలని కోరుతూ,కర్ణాటక ముఖ్య మంత్రి సిద్ధరామయ్య కు సోమవారం మంత్రాలయం శ్రీ మఠం సహాయ మేనేజర్ ఐపి నరసింహ మూర్తి ఆహ్వాన పత్రికను అంద జేశారు. శ్రీ ఆరాధన మెత్సవాలకు కుటుంబ సమేతంగా విచ్చేసి శ్రీ రాఘవేంద్ర స్వామి కపా కటాక్షం, ఆశీస్సులు పొందాలని కోరారు.

## విద్యార్థులకు బస్సు సౌకర్యం కల్పించాలి



ఆస్పరి ఆగస్టు 7 మనం న్యూస్: మోడల్ స్కూల్ విద్యార్థులకు బస్సు సౌకర్యం కల్పించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యవర్గ సభ్యులు ఈశ్వర్,శీను, రాముడు స్పందనలో ఆదోని కలెక్టర్ ను కోరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆస్పరి ఏపీ మోడల్ పాఠశాల లో వివిధ గ్రామాల నుండి దాదాపు 700 మంది విద్యార్థులు సరైన సమయంలో బస్సు సౌకర్యం లేక ఆటోలో పాఠశాలకు చేరుకుంటున్నారని విద్యా ర్థులను దష్టిలో ఉంచుకొని పాఠశాల సమయానికి బస్సు సౌకర్యం కల్పించాలని ఆదోని సబ్ కలెక్టర్ దష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. స్పందించిన సబ్ కలెక్టర్ మూడు రోజుల్లో సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారన్నారు.

## ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్లో ఘనంగా ఇన్వెస్టర్ సెరిమని



కర్నూలు, ఆగస్టు 07, మనం న్యూస్: సోమవారం ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్లో ఇన్వెస్టర్ సెర్మనీ ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపల్ జస్మిత్ కౌర్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించగా హెడ్ బాయ్ సూర్య ముఖేష్ ,హెడ్ గర్ల్ విశిష్ట ,డిప్యూటీ హెడ్ బాయ్ ఉద్భ వ్ ,డిప్యూటీ హెడ్ గర్ల్ నేత్రా ఎంపికవగా హౌస్ కెప్టెన్ విభాగంలో గాంధీ హౌస కెప్టెన్ గా సాహిల్, డిప్యూటీ కెప్టెన్గా రవళి, రామన్ హౌస్ కెప్టెన్గా రాంచరణ్, డిప్యూటీ కెప్టెన్గా హితేష్, ఇందిరా హౌస్ కెప్టెన్గా తన్వీర్, డిప్యూటీ కెప్టెన్గా మనీష్ రెడ్డి, ఠాగూర్ హౌస్ కెప్టెన్గా హర్షిత లు ఎంపిక అవ్వగా స్పోర్ట్స్ కెప్టెన్ గ తిలక్, కల్చరల్ కెప్టెన్గా జస్నీం, ఫైన్ ఆర్ట్స్ కెప్టెన్గ మోహన్ లిటరరీ కెప్టెన్గ రేఖంతిక లు ఎంపిక చేసినట్లు తెలిపారు. ప్రిన్సిపల్ జస్మిత్ కౌర్ మాట్లాడుతూ ఎంపికైన వారు విధివిధానాలకు లోబడి ఉపాధ్యాయులకు విద్యార్థుల కు వారధిగా క్రమశిక్షణతో నడుచుకునేలా మెలగాలని కోరారు.

### స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను

# ఘనంగా నిర్వహించేలా చర్యలు చేపట్టాలి

- జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన





కర్నూలు, ఆగస్టు 7 మనం న్యూస్ : 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పండుగ వాతావరణంలో ఘనంగా నిర్వహించేందుకు ఎటువంటి లోటుపాట్లు లేకుండా చర్యలు గైకొనాలని జిల్లా కలెక్టర్ జి సజన అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పరిషత్ మీటింగ్ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదిక ''జగనన్నకు చెబుదాం -స్పందన'' కార్యక్రమం అనంతరం 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడు కల నిర్వహణ ముందస్తు ఏర్పాట్లపై కలెక్టర్ డాక్టర్ జి.సజన, అధికా రులతో సమీక్షించారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ జి సజన 77వ స్వాతం త్ర్య దినోత్సవ వేడుకల నిర్వహణకు చేయవలసిన ఏర్పాట్లపై అధికారులతో మాట్లాడుతూ ఈ నెల 15న స్థానిక పోలీసు పెరేడ్ గ్రౌండ్ లో నిర్వ హించే వేడుకల్లో.. జెండా వందన కార్యక్రమానికి అవసరమైన అన్ని ఏర్పాట్లను, వేదికను అందంగా అలంకరించాలని అధికారులను ఆదేశిం చారు ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవ త్సరం కూడా స్వాతం త్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించా లన్నారు. వివిధ రకాల శకటాలను ఏర్పాటు చేయడంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు అర్థమయ్యేలా అందంగా తీర్చిదిద్దేలా చర్యలు తీసుకోవాలని అధికారుల ను ఆదేశించారు. అదేవిధంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథ కాలను ప్రజలకు తెలిసేలా ఛాయ చిత్ర ప్రదర్శను కూడా ఏర్పాటు చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులు ఆదేశించారు. స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ప్రభుత్వానికి ఉత్తమ సేవలు అందించిన సిబ్బందికి ఇచ్చే ప్రశంస పత్రాలను ఆయా శాఖల అధికారులు ఉత్తమ సేవల ందించిన సిబ్బందిని మాత్రమే సిఫారసు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రశంసా పత్రాలకు సంబంధించి సిబ్బంది యొక్క పేర్లను ఈనెల 12వ తేదిలోపు, ఛాయ చిత్ర ప్రదర్శన, శకటాలు వివరాలను ఈ రోజు సాయంత్రంలోపు జిల్లా రెవిన్యూ అధికారికి అందజేయాలన్నారు.

## స్పందన అర్జీల పరిష్కారంలో అలసత్వం వద్దు

- సకాలంలో సమస్యలు పరిష్కరించండి
- జిల్లా కలెక్టర్ డా. జి.సృజన



కర్నూలు, ఆగస్టు 7 మనం న్యూస్ : స్పందన కార్యక్రమంలో స్వీకరించిన అర్జీల పరిష్కారంలో అలసత్వం లేకుండా సకాలంలో అర్జీ దారుడు సంతప్తి చెందే స్థాయిలో నాణ్యతతో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డా.జి. సజన సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక ''జగనన్నకు చెబుదాం-స్పందన'' కార్యక్రమంలో ప్రజల నుండి వినతు లను జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సజన, జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య స్వీకరించారు. కార్యక్రమంలో డిఆర్ఓ నాగేశ్వరరావు, జిల్లా అధికారులు, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జగనన్నకు చెబుదాం, స్పందన గ్రీవెన్స్ లను నాణ్యతతో గడువులోగా పరిష్కరించా లన్నారు. రీఓపెన్ అయిన వాటికి సరైన రీతిలో ఎండార్స్మెంట్లు ఇచ్చి పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రీవెన్స్ లను సకాలంలో పరిష్కరించే అంశంపై దష్టి సారించి గ్రీవెన్స్ లను పెండింగ్ లో లేకుండా పరిష్క రించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమంలో కొన్ని వినతులు. : తుగ్గలి మండలం కడమకుంట్ల గ్రామ నివాసి సయ్యద్ రాజసాబ్ వ్రాసుకున్న విన్నపము ఏమనగా తన సర్వే నెంబర్ 308 నందు 16 ఎకరా భూమి కలదని అయితే సదరు భూమి చుక్కల భూమి గాను మరియు నిషేధిత భూముల జాబితాలో ఉన్నది. నా భూమిని నిషేధిత భూముల జాబితా నుండి తొలగించాలని కోరుతూ అర్జీ సమర్పించారు ఎమ్మిగనూరు మండలం కలుగొట్ల గ్రామ నివాసి ఎస్.మహమ్మద్ హుస్సేన్ వ్రాసుకున్న విన్నపము ఏమనగా మా గ్రామ పొలిమేరలు సర్వేనెంబర్ 27 లో 6 ఎకరాల 41 సెంట్లు భూమి కలదు నా భూమిని మా గ్రామములోని వేరే వారు ఆక్రమించు కుంటున్నారని అర్జీ సమర్పించారు. ఓర్వకల్లు మండ లం సోమలగూడూరు గ్రామ నివాసి వ్రాసుకున్న విన్నపం ఏమనగా నేను వద్ధురాలను నాకు వద్ధాప్య పింఛనుకు అర్హత ఉన్న ఇవ్వలేదు ఎందుకు ఇవ్వలేదని అడగగా నీవు ప్రజా సాధికారత సర్వేలో వేరే వారి గహంలో ఉన్నట్లు హౌస్ మ్యాపింగ్ ఉన్నది అందు వలన రాలేదంటున్నారు నాకు వద్ధాప్య పింఛన్ ఇప్పించాలని అర్జీ సమ ర్పించారు. గోనెగండ్ల మండలం పెద్దనెలటూరు బిసి కాలని నివాసి యం రాజేష్ వ్రాసుకున్న విన్నపం నేను 5వ తరగతి పాస్ అయ్యాను కస్తూరిబా పాఠశాలలో చేరడానికి వెళ్ళితే సీట్లు పూర్తిగా అయిపోయాయి అన్నారు, నేను ఆరవ తరగతి చదువుటకు కస్తూరిబా పాఠశాలలో సీటు ఇప్పించాలని అర్జీ సమర్పించారు.

## జగనన్నకు చెబుదాం - స్పందన ఫిర్యాదులు పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ డా. మనజీర్ జిలాని సమూన్



నంద్యాల, ఆగస్టు 07, మనం న్యూస్ : జగనన్నకు చెబు దాం స్పందన ఫిర్యాదులను ప్రజలు సంతప్తి చెందే స్థాయిలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డా. మనజీర్ జిలాని సమూన్ సంబంధిత ధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని వైఎస్సార్ సెంటినరీ హాలులో ప్రజా ఫిర్యాదుల స్వీకరణ స్పంద న కార్యక్రమంలో కలెక్టరుతోపాటు డిఆర్వో పుల్లయ్య తదితర జిల్లాధికారులు ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా.మనజీర్ జిలాని సమూన్ మాటా డుతూ జగనన్నకు చెబుదాం - స్పందన కార్యక్రమం ద్వారా స్వీకరించిన ఫిర్యాదులను ప్రజలు సంతప్తి చెందేస్థాయిలో పరిష్కరించి మళ్లీ రీఓపెన్ కాకుండా చూడాలని జిల్లా కలెక్టర్ డా. మనజీర్ జిలాని సమూన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. జగనన్నకు చెబుదాం ఆడిట్ లో ప్రజలు అసంతప్తి చెందిన కేసులు, రీఓపెన్ దర ఖాస్తులపై ప్రత్యేక దష్టికి సారించి పరిశీలించాలన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం ద్వారా మంజూరైన పనులు పూర్తి చేయడంతో పాటు ఇంకా ప్రారం భించని పనులు గ్రౌండింగ్ అయ్యేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.

**ప్రజా సమస్యల పరిష్కార వేదికలో కొన్ని వినతులు:**

నందికొట్కూరు మండలం బ్రాహ్మణకొట్కూరు గ్రామ కాపు రస్తురాలు రాణెమ్మ గత 10 సంవత్సరాల నుండి సర్వే నంబర్ 345/%%2లో 1.50 ఎకరాల భూమిని సాగుచేసుకుంటూ జీవనం సాగిస్తున్నామని... కానీ ఇంత వరకు ఆ భూమికి ''డీ పట్టా'' ఇవ్వలేదని... సంబంధిత భూమిని నా పేరు మీద డీ పట్టా ఇప్పించి మమ్ములను ఆదుకోవాలని కోరుతూ జిల్లా కలెక్టరు గారికి దరఖాస్తును సమర్పించు కున్నారు. కొలిమిగుండ్ల మండలం కలవటాల గ్రామంలోని ప్రభుత్వం మంజూరు చేసిన అసైన్డ్ భూములలో 32 మంది రైతులు గత 20 సంవత్సరాల నుండి భూములు సాగు చేసు కుంటున్నామని... మాకు డీ పట్టా లు, పాస్ పుస్తకాలు ఇవ్వాలని కలెక్టర్ గారికి దరఖాస్తు సమర్పిం చుకున్నారు. నందికొట్కూరు కాపురస్తురాలు మల్లేపోగు వసుంద రమ్మ తనకు 2021 వ సంవత్సరంలో ప్రకాశం జిల్లా మార్కా పురంకు చెందిన చిలుకా సోలమన్ రాజు నందికొట్కూరు లోని ఏబిఎం ఎయిడెడ్ పాఠశాలలో ఎయిడెడ్ టీచర్ పోస్ట్ ఇప్పిస్తానని నమ్మించి 3 లక్షల రూపాయలు తీసుకొని ఇంతవరకు డబ్బు తిరిగి ఇవ్వడం లేదని మాకు డబ్బును తిరిగి ఇప్పించగలరని కోరుతూ జిల్లా కలెక్టర్ గారికి దరఖాస్తు సమర్పించుకున్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో 218 మంది అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్ కు అర్జీలు సమర్పించారు. ఈ సమస్యలన్నీ విథిన్ ఎస్ఎల్ఏ లోగా పరిష్కరించాలని సం బంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. జిల్లా రెవెన్యూ అధికారి పుల్లయ్య, జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈవో సుబ్బారెడ్డి, ఇతర జిల్లాధికారులు పాల్గొన్నారు.

## నేటి ముఖ్యమంత్రి అసలుకే పంగనామాలు పెడుతున్నాడు

- జిల్లాకు రూపాయ అదనంగా కేటాయించలేని ఆర్థిక మంత్రి దేనికి ?
- రాజీనామా చేసి ఇంట్లో కూర్చుంటే మంచిది
- సీపీఎం పోలిట్ బ్యూరో సభ్యులు బి వి రాఘవులు




కర్నూల్ ఆగస్టు 7 మనం బ్యూరో : కర్నూలు జిల్లా సమగ్ర అభివద్ధి కోసం సిపిఎం పార్టీ గత రెండవ తారీకు నుండి తలపెట్టినటువంటి మహా పాదయాత్ర ఏడవ రోజు తాజ్ ఫంక్షన్ హాల్ నుండి బయలుదేరి రేణుక ఎల్లమ్మ దేవాలయం, రేడియో స్టేషన్, వై జంక్షన్, బళ్లారి చౌరస్తా, కొత్త బస్టాండ్, రాజ్ విహార్, మెడికల్ కళాశాల మీదుగా కలెక్టరేట్ వరకు పాదయాత్ర బందం వెనుక వేలాదిమందితో మహా ప్రదర్శన నిర్వ హించారు. మహా ప్రదర్శనకు వివిధ రకాల కార్మిక, విద్యార్థి, యువజన, మహిళా, మైనారిటీ, సామాజిక సంఘాలు మరియు సీపీఐ పార్టీ ఆధ్వర్యంలోనూ అడుగడుగునా పూలమాలలేసి, పూల వర్షం కురిపిస్తూ, బాణసంచా పేలుస్తూ, తిలకం దిద్ది, హారతి లిస్తూ ఘనంగా స్వాగతం పలికి వారు ప్రదర్శనలో భాగస్వామ్యం అయ్యారు. జిల్లా కలెక్టరేట్ ముందు ఏర్పాటుచేసిన మహా ధర్నా కార్యక్రమ వేదిక పైకి సిపిఎం పోలిట్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కే ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు పి నిర్మల తో పాటు పాదయాత్ర బందానికి నాయకత్వం వహించిన సిపిఎం జిల్లా కార్యదర్శి డి గౌస్ దేశాయి, ఏడు రోజులపాటు పాదయాత్రలో నడిచిన సిపిఎం జిల్లా నాయకులు పి ఎస్ రాధాకష్ణ, కె వెంకటేశ్వర్లు, జి రామకష్ణ, కె.వి నారా యణ, యం డి ఆనంద్ బాబు, వై నగేష్, సి గురుశేఖర్ లతో పాటు మహిళా నాయకులు డి విజయమ్మ, మల్లయ్య లను కరతాల ధ్వనుల మధ్య ఆహ్వానించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి డి గౌస్ దేశాయి అధ్యక్షతన జరిగిన మహాధర్నా కార్యక్రమాన్ని ఉద్దేశించి పోలిట్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు మాట్లాడుతూ ఇప్పటిదాకా రాజకీయ వ్యక్తిగత ప్రయోజనం కోసమో, లేదా వాళ్ళ ఆరోగ్యం కోసమో నడిచే వాళ్ళను మనం చూసి ఉంటామని కానీ ప్రజా సమస్యలు తెలుసుకుంటూ ప్రజా సంక్షేమం కోసం మా నాయకులు నడిచారన్నారు. గతంలో కూడా మేము ఇలాంటి పాదయాత్రలు చేసినప్పుడు వెంటనే ఈ ప్రాంతాలకు వచ్చి, శంకుస్థాపనలు చేసి ఇక అయిపోయింది, అన్ని సమస్యలు పరిష్కారం అయిపోయినాయి అంటూ గెంతు లేశారన్నారు. కానీ వారు వేసిన శిలా ఫలకాలు రాళ్లు తేలిపోయి, మాటలు గాలికి కలిసిపోయాయన్నారు. ఆంధ్ర ప్రదేశ్లో ఉన్న 26 జిల్లాలలో కర్నూలు జిల్లా అత్యంత వెనుకబడింద న్నారు. చదువులోనూ, పరిశ్రమల్లోనూ, సామాజికంగానూ తీవ్రమైన వెనుకబాటు ఉందన్నారు. నాటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆగస్టు 15 సందర్భంగా కర్నూలుకు వస్తూ రోడ్లకు రంగులేసి మొత్తం మారిపోయిందన్నారని, ఆయన రంగులేస్తే నేటి ముఖ్యమంత్రి జగ న్మోహన్ రెడ్డి ఏకంగా జిల్లాకు పంగనామాలు పెడుతున్నారన్నారు. ఆర్థిక శాఖ మంత్రి ఇక్కడివారే అని ప్రజలు సంకలు గుద్దుకున్నారని, ఇక్కడి నుండి పట్టుకెళ్ళడమే తప్ప ఒక్క రూపాయి కూడా అదనంగా కేటాయిం చలేదన్నారు. ఇదేమో సొంత జిల్లా కాబట్టి తన సొంత ఇంటికి చేసు కున్నట్టు కాదన్నారు. అది వెనకబడిన ప్రాంతం వెనుకబడిన ప్రజలకు చేసే బాధ్యతాయుతమైన పనిగా గుర్తించాలన్నారు. ఇలాంటి మంత్రులు ఎమ్మెల్యేలు అసెంబ్లీలో ఉండడం దేనికని, రాజీనామా చేసి ఇంట్లో కూర్చోవాలన్నారు. కర్నూలు ఎంపీ, ఎమ్మెల్యే ఇద్దరూ మాట్లాడుతూ కర్నూల్ రైల్వే స్టేషన్ను చాలా నున్నగా మార్చామని, కాలు కింద పెట్ట కుండా ఎక్కిపోవచ్చు అని కితా బిచ్చుకుంటున్నారన్నారు. కర్నూలు నుండి విజయవాడకు వెళ్లే ఒక రైలు కూడా లేకుండా ఆ మాట మాట్లా డడానికి సిగ్గు లేదా అని విమర్శించారు. గుండ్రేవుల ప్రాజెక్టు ఏమైందని, 20 టీఎంసీల నీళ్లు వస్తే జిల్లా సస్యశ్యామలమవుతుంద న్నారు. వేదవతి మీద ప్రాజెక్టులు కడితే ఆదోని ఆ చుట్టుపక్కల ప్రాంతాలన్నిటికీ నీళ్లు వస్తాయన్నారు. హంద్రీనీవా కాలువ ఉంది. కాల్వకట్టకు రెండు రిజర్వా యర్లు కట్టి రిజర్వాయర్ సైజు తగ్గించారన్నారు. జిల్లాలో ఉన్న చెరువు లను నింపి పిల్ల కాలువలకు నీళ్లు ఇస్తే ప్రజలకు సాగునీటితో పాటు తాగునీటి సమస్యను కూడా పరిష్కరించవచ్చన్నారు. ఓర్వకల్లు ఇండస్ట్రి యల్ హబ్ అన్న మాటే గాని ఇప్పటిదాకా ఉప యోగంలోకి తీసుకు రాలేదన్నారు. జిల్లాలో ప్రజలంతా సమస్యలతో నలుగుతుంటే, జిల్లా ప్రజా ప్రతినిధులు మాత్రం కమీషన్లతో కులుకు తున్నారన్నారు. ఇప్ప టికైనా సమస్యలపై దష్టి సారించకపోతే ప్రజా ప్రతి నిధులకు శంకరగిరి మాన్యాలు తప్పవన్నారు. మహాధర్నా కార్యక్రమంలో జిల్లా నాయకులు రామాంజనేయులు, అంజిబాబు, నాగేశ్వరరావు, లింగన్న, లక్ష్మన్న, వీర శేఖర్, హనుమంతు, అబ్దుల్లా, రాఘవేంద్ర, కృష్ణ, కరుణాకర్, వెంకట రాముడు, కర్నూల్ న్యూ సిటీ, ఓల్డ్ సిటీ కార్య దర్శులు రాముడు, రాజశేఖర్, నాయకులు నరసింహులు, సాయిబాబా, విజయ్, సుధాక రప్ప, ప్రభాకర్, రామకృష్ణ తో పాటు ఐదు వేల మంది మహాధర్నా కార్యక్రమంలో పాల్గొన్నారు.

## జాబ్ మేళాకు విశేష స్పందన



నందికొట్కూరు ప్రతినిధి, ఆగస్టు 07, (మనం న్యూస్) : బసిరెడ్డి మెమోరియల్ డిగ్రీ కళాశాలలో చైర్మన్ సూదిరెడ్డి శ్రీధర్ రెడ్డి, ఈ డి సూదిరెడ్డి రమేష్ రెడ్డి, కరస్పాండెంట్ వీరబొమ్మ సత్యనారాయణ , వీరబొమ్మ సరలా దేవిల ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా సోమవారం నిర్వహించారు. ఆ జాబ్ మేళాకు విశేష స్పందన లభించింది. దాదాపు ఈ జాబ్ మేళాకు 600 మందికి పైగా హాజరవ్వగా 441 మందికి ఉద్యోగ అవకాశాలు లభించినట్లు వారు పేర్కొన్నారు. జాబ్ మేళా ఉద్యోగాలు సాధించిన యువతీ యువకులకు సాయంత్రం జాబ్ ఆఫరింగ్ లెటర్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ జాన్ ఎలీషాబాబు, రమేష్, మన్సూర్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎస్ఐఆర్ బ్యాటరీ షాప్ ప్రారంభం



నంది కొట్కూరు టౌన్, ఆగస్టు, 07 ( మనం న్యూస్) : నందికొట్కూరు పట్టణంలో సోమవారం ముచ్చుమర్రి ఆటోస్టాండ్ ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన బ్యాటరీస్ షాప్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అబ్దుల్ రహిమాన్ (మౌలానా) 2వ వార్డ్ కౌన్సిలర్ జాకీర్ హుస్సేన్ హాజరయ్యారు. అనంతరం వారు రిబ్బన్ కట్ చేసి షాప్ ను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో నందికొట్కూరు మున్సిపల్ వైస్-చైర్మన్ రబ్బానీ, పట్టణ మైనార్టీ నాయకులు లారీలా నజీర్ అహ్మద్,షేక్ జమీల్, అబ్దుల్ రహిమాన్, మహమ్మద్, నవీన్, హర్షద్, అబ్బాస్లు పాల్గొన్నారు.

# టీ20ల్లో పాక్ కెప్టెన్ సంచలనం..

## విండీస్ లెజెండ్ సరసన బాబర్

పాకిస్థాన్ కెప్టెన్ బాబర్ అజాం అరుదైన ఫీట్ సాధించాడు. లంక ప్రీమియర్ లీగ్‌లో తొలి సెంచరీ కొట్టిన అతను టీ20ల్లో పదో సెంచరీ ఖాతాలో వేసుకున్నాడు. దాంతో, పొట్టి క్రికెట్లో 10కి పైగా సెంచరీలు బాదిన వెస్టిండీస్ దిగ్గజం క్రిస్ గేల్ రికార్డు సమం చేశాడు. అయితే.. ఈ ఫార్మాట్లో అత్య ధిక సెంచరీల రికార్డు మాత్రం గేల్ పేరిటే ఉంది.కొలంబో స్ట్రయికర్స్ జట్టు తరఫున ఆడు తున్న బాబర్ సెంచరీతో కదం తొక్కాడు. ఈరోజు గాలే టైటాన్స్‌తో జరిగిన మ్యాచ్లో అతను 59 బంతుల్లోనే 104 పరుగులు సాధించాడు. దాంతో, 183 పరుగుల లక్ష్య ఛేదనలో కొలంబో జట్టు 7 వికెట్ల తేడాతో గెలుపొందింది.పొట్టి ఫార్మాట్లో బాబ ర్కు గొప్ప రికార్డు ఉంది. ఈ స్టార్ ఆటగాడు 52 ఇన్నింగ్స్లోనే 2వేల పరుగులు కొట్టాడు. అంతేకాదు ఒక వరల్ కప్లో నాలుగు హాఫ్ సెంచరీలు, 303 పరుగులతో మరో రికార్డు నెలకొల్పాడు. నిరుడు బాబర్ సారథ్యంలోని పాక్ ఫైనల్ చేరింది. అయి తే.. ఇంగ్లండ్ జట్టు చేతిలో అనూహ్యంగా 5 వికెట్ల తేడాతో ఓడిపోయింది.




### ఐదో స్థానంలో కోహ్లీ

ప్రస్తుతం పొట్టి ఫార్మాట్లో ఎక్కువ శతకాలు కొట్టింది ఎవరో తెలుసా..? విండీస్ విధ్వంసక ఓపెనర్ క్రిస్ గేల్. అతను 22 సెంచరీలతో అగ్ర స్థానంలో ఉన్నాడు. పాక్ కెప్టెన్ బాబర్ 10 సెంచరీ తో రెండో స్థానంలో ఉన్నాడు. ఆస్ట్రేలియా ఫస్ట్ క్లాస్ క్రికెటర్ మైకేల్ క్లింగర్, డాషింగ్ డేవిడ్ వార్నర్ 8 శతకాలతో మూడో స్థానంలో ఉన్నారు. టీమిండియా స్టార్ విరాట్ కోహ్లీ 8 సెంచరీలతో ఐదో స్థానంలో నిలిచాడు.

# 'ప్లేయర్ ఆఫ్ ది మంత్' అవార్డు..

## ఈ ముగ్గురు ఆల్‌రౌండర్ల మధ్యే పోటీ




ఐసీసీ ప్లేయర్ ఆఫ్ ది మంత్ అవార్డు రేసులో ఈసారి ముగ్గురు ఆల్రౌండర్లు పోటీ పడుతున్నారు. ఆస్ట్రేలియాకు చెందిన అష్ గార్డ్నర్, అలిసా పెర్రీ, ఇంగ్లండ్ బౌలింగ్ ఆల్రౌండర్ నాట్ సీవర్ బ్రంట్ మధ్య గట్టి పోటీ నెలకొంది. జూన్ నెలకు ప్లేయర్ ఆఫ్ ది మంత్ అవార్డు దక్కించుకున్న గార్డ్నర్ మళ్లీ పోటీలో ఉండడం విశేషం. గత నెలలో అన్ని ఫార్మా ట్లలో దంచి కొట్టిన అలీసా పెర్రీ తొలిసారి ఈ అవా ర్డుకు నామినేట్ అయింది. ఇంగ్లండ్ ఆల్రౌండర్ సీవర్ బ్రంట్ ఈమధ్య అద్భుతంగా రాణి స్తోంది. నిరుడు ఐసీసీ మహిళా క్రికెటర్ ఆఫ్ ది ఇయర్ అవార్డు గెలుకున్న ఆమె వన్డేల్లో రెండు సెంచరీలు బాదింది. దాంతో, ఈసారి ప్లేయర్ ఆఫ్ ది మంత్ పోటీలో నిలిచింది.పురుషుల విభాగంలో యాషెస్ హీరోలు ఇంగ్లండ్ ఓపెనర్ జాక్ క్రాలే, పేసర్ క్రిస్ వోక్స్ ప్లేయర్ ఆఫ్ ది మంత్ అవార్డుకు నామినేట్ అయ్యారు. వీళ్లతో పాటు నెదర్లాండ్స్ బాస్ డీ లీడె కూడా బరిలో ఉన్నాడు. జింబాబ్వేలో ఈ మధ్యే ముగిసిన వన్డే వరల్ కప్ క్వాలిఫయింగ్ పోటీల్లో లీడె అదరగొట్టాడు. ఐసీసీ స్వతంత్ర ఓటింగ్ అకాడమీ, ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఫ్యాన్స్ విజేత ను నిర్ణయిస్తారు. ఇందులో ఎక్కువ ఓట్లు వచ్చిన వాళ్లను ఐసీసీ ప్లేయర్ ఆఫ్ ది మంత్‌గా ప్రక టిస్తుంది.




# పాకిస్థాన్ చీఫ్ సెలెక్టర్‌గా ఇంజమామ్..

### అతను ఈ పదవి చేపట్టడం ఎన్నోసారంటే..?

వన్డే వరల్ కప్ ముందు పాకిస్థాన్ క్రికెట్ బోర్డు కీలక నిర్ణయం తీసు కుంది. మాజీ కెప్టెన్ ఇంజమామ్ ఉల్ హక్‌ను మళ్లీ పురుషుల జట్టు చీఫ్ సెలెక్టర్‌గా ఎంపిక చేసింది. అనుభవజ్ఞుడైన అతడి సేవల్నిప్రపంచ కప్లో ఉప యోగించుకోవాలని బాధ్యతలు అప్పగించింది.గతంలో మూడేళ్ల పాటు ఇం జమామ్ చీఫ్ సెలెక్టర్గా సేవలందించాడు. 2016 నుంచి 2019 ఈ పదవిలో కొనసాగాడు. మళ్లీ ఈసారి సరిగ్గా ప్రపంచ కప్ ముందు అతడు చీఫ్ సెలెక్ట ర్గా బాధ్యతలు చేపట్టడం విశేషం. వరల్ కప్లో ఆడేందుకు తమ జట్టును భారత్కు పంపేందుకు పాక్ ప్రభుత్వం అంగీకరించిన విషయం తెలిసిం దే.చీఫ్ సెలెక్టర్గా ఇంజమామ్ వెంటనే పనిలోకి దిగనున్నాడు. అఫ్గనిస్థాన్తో మూడు వన్డేల సిరీస్కు జట్టును ఎంపిక చేయనున్నాడు. ఆ త ర్వాత ఆసి యా కప్, వన్డే వరల్ కప్ వంటి ప్రధాన టోర్నీలకు ఇంజమామ్ నేతృత్వం లోని సెలెక్షన్ కమిటీ జట్టును సెలెక్ట్ చేయనుంది. టీమ్ డైరెక్టర్ మి కీ ఆర్థర్, హెడ్ కోచ్ గ్రాంట్ బ్రాడ్బర్న్ కూడా ప్రస్తుత సెలెక్షన్ కమిటీలో సభ్యులుగా ఉన్నారు.నిరుడు టీ20 వరల్ కప్ ఫైనల్లో పాకిస్థాన్ జట్టు రన్నర ప్గా నిలిచిం ది. దాంతో ఈ సారి భారత్లో జరు గను న్న వన్డే వరల్ కప్లో ట్రోఫీ ందుకోవాలనే పట్టుదలతో ఉంది.

# బోర్డులు ఆ ఒక్కటి చేస్తే చాలు..

### క్రికెటర్లు ఫ్రాంచైజీలకు ఆడరు : శ్రీలంక దిగ్గజం

టీ20 లీగ్స్‌కు ఆదరణ పెరగడంతో జాతీయ జట్టుకు ఆడే ఆటగాళ్ల సంఖ్య తగ్గుతోంది. ఇంగ్లండ్, ఆస్ట్రేలియాతో సహ పలు దేశాలు ఈ సమస్య ఎదుర్కొంటున్నాయి. చాలా క్రికెట్ బోర్డులను ఇబ్బంది పెడుతున్న ఈ సమస్యకు శ్రీలంక దిగ్గజ పేసర్ చమిందా వాస్ పరిష్కారం సూచించాడు. అన్ని దేశాల క్రికెట్ బోర్డులు ఆటగాళ్ల మ్యాచ్ ఫీజులు పెంచాలని, అప్పడే వాళ్లు ఫ్రాంచైజీలతో దీర్ఘ కాల ఒప్పందం చేసుకోరని అన్నాడు. 'ఒకవేళ అన్ని క్రికెట్ బోర్డులు అలా చేస్తే ఆటగాళ్లు ఏ ఫార్మాట్‌లో ఆడాలి? అనేది నిర్ణయించుకుంటారు. అందులో నిలకడగా పరుగులు సాధిస్తారనే నమ్మకం నాకుంది' అని వాస్ చెప్పుకొచ్చాడు. అంతేకాదు ఈ వెటరన్ పేసర్ తమ దేశంతో జరుగుతున్న లంక ప్రీమియర్ లీగ్‌పై కూడా స్పందించాడు. 'ఈ లీగ్ స్థానిక ఆటగాళ్ల కెరీర్కు ఎంతో ఉపయోగపడుతుంద'ని అన్నాడు. శ్రీలంక జట్టు గొప్ప బౌలర్లలో వాస్ ముందు వరుసలో ఉంటాడు. ఈ ఎడమ చేతివాటం పేసర్ టెస్టుల్లో 355 వికెట్లు పడగొట్టాడు. వన్డేల్లో 322 మ్యాచ్లు ఆడిన వాస్ 400 వికెట్లు నేలకూల్చాడు. అంతేకాదు 2003 వరల్ కప్‌లో బంగ్లాదేశ్‌పై హ్యాట్రిక్ నమోదు చేశాడు. ఈ టోర్నీలో 23 వికెట్లు తీసి అత్యధిక వికెట్ల వీరుడుగా రికార్డుల్లోకి ఎక్కాడు. ఒకప్పటితో పోల్చితే ఇప్పుడు క్రికెట్లో ఎన్నో మార్పులు వచ్చాయి. టెస్టులు, వన్డేల కంటే టీ20 మ్యాచ్లకు క్రేజ్ ఎక్కువైంది. బీసీసీఐ నిర్వహిస్తున్న ఇండియన్ ప్రీమియర్ లీగ్ సక్సెస్ కావడంతో టీ20 లీగ్స్ హవా మొదలైంది. దాంతో, ప్రపంచవ్యాప్తంగా టీ20 లీగ్స్ పుట్టుకొచ్చాయి. రూ. కోట్లలో ఆదాయం వస్తుండడంతో చాలామంది క్రికెటర్లు ఆ లీగ్స్‌లో ఆడేందుకే ప్రాధాన్యం ఇస్తున్నారు. ప్రస్తుతం దక్షిణాఫ్రికా టీ20 లీగ్, బిగ్‌బాష్ లీగ్, పాకిస్థాన్ సూపర్ లీగ్, గ్లోబల్ టీ20 లీగ్.. ఇలా పలు దేశాల్లో పొట్టి ఫార్మాట్ లీగ్స్ జరుగుతున్నాయి.



### హాట్ హాట్ లుక్‌లో

# చల్ల చల్లగా..

## నేహాశర్మ వీడియో వైరల్

రామ్ చరణ్ డెబ్యూ మూవీ చిరుతలో హీరోయిన్‌గా మెరిసి తెలుగు ప్రేక్షకులకు హాయ్ చెప్పింది బీహార్ భామ నేహా శర్మ . ఎంట్రీతోనే మంచి బ్రేక్ అందుకున్న ఈ భామకు ఆ తర్వాత చెప్పుకునేంత సినిమాలు లేకుండా పోయాయి. సోషల్ మీడియాలో చాలా చురుకుగా ఉండే ఈ భామ ఎప్పుడూ ఏదో ఒక పోస్ట్‌తో నెటిజన్లను ఖుషీ చేస్తుంటుంది. నేహా శర్మ తాజాగా ఐస్ బకెట్ ఛాలెంజ్‌లో పాల్గొన్నది. నేహా శర్మ చల్లటి వాతావరణంలో రెడ్ స్విమ్ షూట్‌లో హాట్ హాట్ లుక్‌లో మెస్మరైజ్ చేస్తూ.. చల్ల చల్లని ఐస్లోకి దిగి ఛాలెంజ్‌లో జాయిన్ అయింది. సోదరి ఐషా శర్మ కూడా ఈ ఛాలెంజ్‌లో పాల్గొన్నది. శర్మ సిస్టర్స్ ఐస్ బకెట్ ఛాలెంజ్ వీడియోలు ఇప్పుడు నెట్టింట ట్రెండింగ్ అవుతున్నాయి. నేహాశర్మ చిరుత తర్వాత వరుణ్ సందేశ్ సరసన 'కుర్రాడు' సినిమాలోనూ కనిపించింది. ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద ఆశించిన సక్సెస్ అందుకోలేకపోయింది.

మనం సినిమా
manamcinema

# హైదరాబాద్‌లో ప్రభాస్ టీం

### కల్కి 2898 ఏడీ షూటింగ్ క్రేజీ న్యూస్



పాన్ ఇండియా స్టార్ హీరో ప్రభాస్ కాం పౌండ్ నుంచి వస్తున్న ఇంట్రెస్టింగ్ ప్రాజెక్ట్ కల్కి 2898 ఏడీ. సైన్స్ ఫిక్షన్ జోనర్లో మహా నటి ఫేం నాగ్ అశ్విన్ తెరకెక్కిస్తున్నాడు. ఈ చిత్రం హాలీవుడ్ సినిమాలకు ఏ మాత్రం తగ్గకుండా హై టెక్నికల్ వాల్యూస్‌తో ఉండబోతున్నట్టు గ్లింప్స్ వీడియోతో క్లారిటీ ఇచ్చేశాడు. ఇప్పుడు సినిమా షూటింగ్‌కు సంబంధించిన క్రేజీ అప్డేట్ బయటకు వచ్చింది. ముందుగా వచ్చిన అప్డేట్ ప్రకారం ఈ మూవీ షూటింగ్ హైదరాబాద్‌లో ఆదివారం రాత్రి షురూ అయింది. ఆగస్టు 28 వరకు ప్రధాన నటీనటులపై వచ్చే ము ఖ్యమైన సన్నివేశాలను చిత్రీకరించనున్నారు. ఫస్ట్ గ్లింప్స్‌కు వచ్చిన రెస్పాన్స్ చూసి.. సినిమాపై మరిన్ని జాగ్రత్తలు తీసుకుంటోందట నాగ్ అశ్విన్ టీం. ఇప్పటికే సినిమాలోకీ రోల్ పోషిస్తున్న రైడర్లు బ్లాక్ కాస్ట్యూమ్స్‌లో కవచం ధరించి ఆయుధాలతో కనిపిస్తూ.. కల్కి 289 8 ఏడీపై అంచనాలు పెంచేస్తున్నారు. కల్కి 2898 ఏడీ నుంచి మేకర్స్ విడుదల చేసిన దీపికా పదుకొనే, ప్రభాస్ హ్యాండ్ పోస్టర్లు సోషల్ మీడియాలో హల్ చల్ చేస్తున్నాయి. కల్కి 2898 ఏడీ చిత్రంలో బాలీ వుడ్ స్టార్ యాక్టర్లు దీపికా పదుకొనే, దిశా పటానీ, అమితాబ్ బచ్చన్, లజెండరీ యాక్టర్ కమల్ హాసన్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఇప్ప టికే మేకర్స్ లాంఛ్ చేసిన కల్కి 2898 ఏడీ రైడర్స్ (యూని ఫారమ్డ్ విలన్ ఆర్మీ) కాస్ట్యూమ్స్ మేకింగ్, అసెంబ్లింగ్ వీడియో క్యూరి యాసి టీని అమాంతం పెంచేస్తుంది. ఈ చిత్రాన్ని 2024 జనవరి 12న విడు దల చేయబోతున్నట్టు ప్రకటించారు.

### అందుకే తమన్నా రాలేదట

మెగాస్టార్ చిరంజీవి హీరోగా తమన్నా కథానాయికగా రాబోతున్న సినిమా భోళా శంకర్. మెహర్ రమేష్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా ఈనెల 11న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో హైదరాబాద్‌లో ఆదివారం విడుదల ముందస్తు వేడుక నిర్వహించారు. ఈ ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు హీరో యిన్ తమన్నా మాత్రం హాజరు కాలేదు. దాంతో మెగా ఫ్యాన్స్ 'మా బాస్ సినిమా ఫంక్షన్‌కి ఎందుకు రాలేదు ?' అంటూ తమన్నాకి ట్వీట్స్ చేస్తున్నారు. ప్రముఖ మేకప్ ఆర్టిస్ట్ ఫ్లోరియన్ హురెల్ ముంబయిలో మొట్ట మొదటి సారిగా సెలూన్ ప్రారం భించారు. ఈ కార్యక్రమానికి తమన్నా ముఖ్య అతిథిగా హాజరు అయింది. అందుకే భోళా శంకర్ ఈవెంట్‌కి తమన్నా రాలేక పోయింది అని తెలుస్తోంది.

# రామ్‌చరణ్ గేమ్ ఛేంజర్ అప్‌డేట్

### నయా షెడ్యూల్ వివరాలివే..!

టాలీవుడ్ స్టార్ రాంచరణ్ ప్రస్తుతం గేమ్ ఛేంజర్ సినిమాతో బిజీగా ఉన్నాడని తెలిసిం దే. ఆర్సీ 15 ప్రాజెక్టుగా తెరకెక్కు తున్న స్టార్ డైరెక్టర్ శంకర్ దర్శకత్వం వహిస్తున్నాడు. బాలీవుడ్ భామ కియారా అద్వానీ ఫీమేల్ లీడ్ రోల్ నటిస్తోంది. తాజాగా ఈ సినిమాకు సంబంధించిన ఇంట్రెస్టింగ్ అప్డేట్ బయటకు వచ్చింది. తాజా టాక్ ప్రకారం గేమ్ ఛేంజర్ కొత్త షెడ్యూల్ నేడు షురూ కానుంది. సుమారు 20 రోజులపాటు ఈ షెడ్యూల్ కొన సాగనుంది. రాంచరణ్, కియారా అద్వానీ, ఎస్జే సూర్య ఇతర నటీనటులపై వచ్చే కీలక సన్నివేశాలను షూట్ చేయనుందట. ఈ ఇంట్రెస్టింగ్ అప్డేట్‌తో ఫుల్ ఖుషీ అవుతున్నారు రాంచరణ్ ఫాలోవర్లు, అభిమానులు. ముందుగా అనుకున్న షెడ్యూల్ ప్రకారం షూటింగ్ పూర్తయితే ఈ చిత్రాన్ని 2024 సమ్మర్లో ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చే ప్లాన్ చేస్తోంది శంకర్ టీం. ఇప్పటికే విడుదల చేసిన గేమ్ ఛేంజర్ లుక్ సినిమాపై అంచనాలు పెంచేస్తుంది.




పొలిటికల్ థ్రిల్లర్ జోనర్లో వస్తున్న గేమ్ ఛేంజర్లో బాలీవుడ్ నటుడు హ్యారీ జోష్ విలన్గా నటిస్తుండగా.. రాజోలు భామ అంజలి మరో ఫీ మేల్ లీడ్ రోల్ పోషి స్తోంది. ఎస్జే సూర్య, శ్రీకాంత్, సముద్ర ఖని, నవీన్ చంద్ర, జయరాయ్, సునీల్ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ మూవీని శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్ దిల్ రాజు అత్యంత భారీ బడ్జెట్‌తో తెరకెక్కిస్తున్నారు. గేమ్ ఛేంజర్ చిత్రానికి కార్తీక్ సుబ్బరాజు కథనందిస్తుండగా.. సాయిమాధవ్ బుర్రా డైలాగ్స్ అందిస్తున్నారు.

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Akshara Printers, Jana chaitanya Colony, Plot No.47, Tiruchanoor Road, Tirupathi (AP), And Published at H.No. 23-3-46, 1st Floor, Katamaraju vari Veedhi, Amaravathi Road, Naidupet, Guntur (District), AP-522002. CHIEF EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.APTEL/2016/73939. Phone No.040-27819999. E-mail Id: editor@manamnews.com.